

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com





హైదరాబాద్ మంగళవారం 3-11-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:78 పేజీలు: 4 వెల: రూ.1/-


# నేడే దుబ్బాక ఉప ఎన్నిక పోలింగ్

సిద్దిపేట,నవంబర్2(ఆర్ఎన్ఎ): సిద్దిపేటలో దుబ్బాక ఉప ఎన్నిక రంగం సిద్ధం అయ్యింది. ప్రచారహోరు ముగిసిన వెంటనే నేతలు ఇంటింటా ప్రచారంతో గెలుపు కోసం యత్నించారు. మంగళవారం జరగనున్న ఉప ఎన్నిక లపోలింగ్‌కు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మరోవైపు పోలీసులు పక్కాబందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. దుబ్బాక పోరులో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మరో ఇరవై మంది బరిలో ఉన్నారు. మంగళవారం దుబ్బాకలో పోలింగ్ జరగనుండగా.. 10న కౌటింగ్ చేపట్టి ఫలితం వెల్లడించనున్నారు. దుబ్బాక ఉప ఎన్నికకు పోలింగ్ జరుగనుండగా, స్థానికేతరులను అక్కడి నుంచి పంపించి వేశారు. ఉప ఎన్నికల బరిలో 23 మంది అభ్యర్థులు ఉన్నారు. టీఆర్ఎస్ నుంచి సోలిపేట సుజాత, కాంగ్రెస్ నుంచి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నుంచి రఘునందన్ రావు పోటీపడుతున్నారు. ఈ నెల 3న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.నియోజకవర్గంలో లక్షా 98 వేల 756 మంది ఓటర్లున్నారు. అధికారులు 315 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 89 కేంద్రాలను సమస్యాత్మకంగా పోలీసులు గుర్తించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి మృతి చెందడంతో నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. టీఆర్ఎస్ నుంచి రామలింగారెడ్డి సతీమణి సోలిపేట సుజాత పోటీలో ఉన్నారు. ఉప ఎన్నికకు అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 3న ఉప పోలింగ్ జరుగనుండగా 10న ఓట్ల లెక్కింపు నిర్వహించారు.

ఈ ఉప ఎన్నికలో 1,98,807 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 98028 మంది పురుషులు, 100719 మహిళలు ఓటు హక్కు వినియోగించు కోబోతున్నారు. ఈ ఉప ఎన్నికకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నిక నిర్వాహణకు 5,000 సిబ్బందిని నియామకం చేశారు.

అలాగే 315 బూత్‌లు, 89 సమస్యాత్మక కేంద్రాలు ఏర్పాటు చేశారు ఎన్నికల అధికారులు. కోవిడ్ నిబంధనలతో

## భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన అధికారులు
## పోలింగ్ ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు
## ఉప ఎన్నిక బరిలో 23 మంది అభ్యర్థులు
## కరోనా నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్న అధికారులు

ఈ పోలింగ్ జరగనుంది. అందుకు తగ్గ ఏర్పాట్లు చేసారు. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భారతి హోలికేరి పిలుపునిచ్చారు. దుబ్బాక ఉప ఎన్నికకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉప ఎన్నికలో మొత్తంగా 315 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ బూత్‌లో కొవిడ్ నిబంధనాలు పాటించేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటరుకు ఓటరుకు మధ్య భౌతికదూరం పాటించేలా 5 మీటర్ల దూరం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వీల్ చైర్లు, గర్భిణులు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్నికల సందర్భంగా ఆ ప్రాంతంలో పని చేసే అందరికి సెలవుదినంగా ప్రకటించామని తెలిపారు. కరోనా వైరస్ తీవ్ర ప్రభావం అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో థర్మల్ స్క్రీనింగ్ పరికరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ స్క్రీనింగ్ ఎవరికైనా జ్వరం ఉన్నట్టు అనిపిస్తే వారికి ఓటు హక్కును పోలింగ్ చివరి గంటలో వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పోలింగ్ అధికారులకు థర్మల్ స్క్రీనింగ్ చేయన్నుట్లు తెలియజేశారు. అధికారులకు జ్వరం ఉంటే ప్రత్యామ్నాయంగా ఇద్దరు అధికారులను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు సంతకం చేస్తారు కాబట్టి వారికి గ్లౌజు అందిస్తున్నట్లు వివరించారు. ఒకవేళ కోవిడ్ బాధితులు అయితే వారు పీపీఈ కిట్లను ధరించి ఓటు వేయాలని సూచించారు.

ఈ ఉప ఎన్నికలో వందశాతం ఓటింగ్ జరగడానికి అధికారులు తీవ్ర కసరత్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఓటింగ్ శాతం పెంచేలా గ్రామగ్రామాన జానపద కళాకారులతో అవగాహన కల్పించామని చెప్పారు. అంతేకాక పోస్టల్ బ్యాలెట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఓటు వేసే వారి వద్దకు అధికారులు ప్రత్యేకంగా వెళ్లి ఓటు వేసే ప్రక్రియను వీడియో తీసి, ఆ బ్యాలెట్‌ను సీల్ వేసి బాక్స్‌లో వేయిస్తున్నట్లు చెప్పారు. దుబ్బాక నియోజకవర్గం మొత్తంగా 1,98,756 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 1,00,778 మంది మహిళ ఓటర్లు, 97,978 పురుషులు ఉన్నట్లు తెలిపారు. దుబ్బాక పరిధిలో మొత్తంగా 315 పోలింగ్ కేంద్రాలున్నాయని, ఇందులో 89 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలని పోలీస్ కమిషనర్ జోయెల్ తెలిపారు. ఈ సమస్మాతక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఉప ఎన్నికకు 2,000 వేల మంది బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భద్రత బలగాలు ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద, ప్రతీ సెక్టార్ అధికారులతో స్ట్రాంరూంల వద్ద తదితరల ప్రాంతాల్లో బలగాలు ఉంటాయన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతంను తెలియజేస్తామన్నారు. ఈ నెల 3 న పోలింగ్ నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికలు జరిగే ప్రతి ప్రదేశంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్‌కు 48 గంటల ముందు 144 సెక్షన్ పూర్తిగా అమలులోకి తెచ్చారు. ఒకే చోట నలుగురు ఐదుగురు గుమిగూడి ఉండరాదని తెలిపారు. అంతేకాక ఇతర ప్రాంతాల నుంచి ప్రచార నిమిత్తం వచ్చిన వారు దుబ్బాక పరిధిలో కనిపించరాదని సూచించారు. దుబ్బాక పరిధిలో మొత్తంగా 10 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సీపీ జోయల్ డేవిస్ తెలిపారు.

# దుబ్బాక ఎన్నికకు ముందురోజే బిజెపికి షాక్

## పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్‌లో చేరిన శ్రీధర్ రెడ్డి
## మంత్రి కెటిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్ననేత
## దుబ్బాకలో విజయం టిఆర్ఎస్‌దే అని వెల్లడి
## -కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శరణ్యమని వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): దుబ్బాకుప ఎన్నికకు ఒకరోజు ముందే బిజెపికి ఊహించని షాక్ తగిలింది. అయితే బీజేపీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బకొట్టేందుకు టీఆర్ఎస్ వ్యూహాన్ని రచించింది. బీజేపీ రాష్ట్ర నాయకుడిని టీఆర్ఎస్‌లో చేర్చుకుని ఆ పార్టీకి షాకిచ్చింది. బీజేపీ నేత రావుల



మంత్రి కెటిఆర్ సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరిన బిజెపి నేత శ్రీధర్ రెడ్డి. చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే బాల్క సుమన్ ఉన్నారు.

శ్రీధర్ రెడ్డి టీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో శ్రీధర్ రెడ్డి పార్టీలో చేరారు. రావుల శ్రీధర్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రాజీనామా లేఖను బీజేపీ అధిష్టానానికి పంపారు. బీజేపీలో తాను 11 సంవత్సరాలుగా ఉన్నానని, తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్, బీజేపీ మధ్య దుబ్బాక యుద్ధం నడుస్తోంది. దుబ్బాక నియోజకవర్గానికి మంగళవారం ఎన్నికలు జరుగనున్నాయి. దుబ్బాకలో విజయంపై రెండు పార్టీలు ధీమాతో ఉన్నక్రమంలో శ్రీదర్ రెడ్డి రాజీనామాచేయడం, టిఆర్ఎస్ లో చేరడంవ్యూహాత్మక రాజకయాలుగా భావించాలి. బీజేపీ తరఫున శ్రీధర్‌రెడ్డి గొంతును వినిపిస్తుండేవారు. ప్రత్యర్థి పార్టీల నేతలపై ఆయన విరుచుకుపడుతుండేవారు. నిన్న మొన్నటి వరకూ దుబ్బాక ఉప ఎన్నికపై శ్రీదర్ మాట్లాడారు. టీవీ డిబెట్స్, మీడియా మీట్‌లు పెట్టి మరీ టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తీరుపై మండిపడ్డారు. అంతేకాకుండా దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు డబ్బుల వ్యవహారంపై కూడా ఇటీవలే స్పందించి అధికార పార్టీపై విమర్శలు ఎక్కుపెట్టారు. అయితే అనూహ్యంగా ఇలా పార్టీకి రాజీనామా చేయడంపై రాష్ట్ర బీజేపీ నేతలు ఒకింత షాక్‌కు గురయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతిలోనే భద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం రావుల శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. గత 11 సంవత్సరాల నుంచి బీజేపీలో వివిధ స్థాయిల్లో ప్రజలకు సేవలందించాను అని తెలిపారు. జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశాను. గత రెండు సంవత్సరాల నుంచి ప్రజల మధ్య ఉంటున్నాను. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను పరిశీలించాక టీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణతో పాటు హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్ కేసీఆర్ చేతిలోనే భద్రంగా ఉంటుందన్నారు. దేశంలో అగ్రగామిగా నిలవాలంటే కేసీఆర్ నాయకత్వం తప్పనిసరి అని రావుల శ్రీధర్ రెడ్డి తెలిపారు. దుబ్బాక చైతన్యవంతమైన ప్రజాక్షేత్రం. నేడు జరగబోయే ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా టీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గత ఫలితం పునరావృతం కాబోతుందన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో తనకున్న అనుభవాన్ని, శక్తియుక్తులను టీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఉపయోగిస్తాను అని స్పష్టం చేశారు. ఇరిగేషన్, విద్యుత్, ఐటీ రంగంలో తెలంగాణ మందంజలో ఉందన్నారు. ఈ రాష్ట్రం బాగుపడాలంటే కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇది ప్రతి పార్టీ నాయకుడు గుర్తుంచుకోవాలన్నారు. కరోనా సమయంలోనూ ప్రతి వ్యక్తిని, కుటుంబాన్ని దేవుడిలా ఆదుకున్నారు. ఇటీవల వచ్చిన వరదలకు ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు అని రావుల శ్రీధర్ రెడ్డి తెలిపారు.



ప్రగతిభవన్ వద్ద అంబులెన్స్ సేవలను ప్రారంభించిన మంత్రికెటిఆర్. చిత్రంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపి మాలోత్ కవిత తదితరులు ఉన్నారు.

# గిఫ్ట్ ఎ స్మైల్ కింద అంబులెన్సులు

## జెండా ఊపి ప్రారంభించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రజల కోసం ఉచితంగా అంబులెన్సులను అందించే కార్యక్రమం ఇంకా కొనసాగుతుంది. ఈ మేరకు సోమవారం ప్రగతిభవన్‌లో 19 అంబులెన్సులను వివిధ జిల్లాలకు పంపించారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా డొనేట్ చేసిన ఈ అంబులెన్సులను మంత్రి కేటీఆర్ ప్రగతి భవన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి గంగుల కమలాకర్ రెండు, మంత్రులు నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ఒక్కో అంబులెన్స్ చొప్పున అంది ఇవ్వగా,ఎమ్మెల్సీలు నవీన్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు నేతలు వాసిలి చంద్రశేఖర ప్రసాద్, ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, ఎంపీ కవిత మాలోత్, ఎమ్మెల్యే సంజయ్, నడిపల్లి వెంకటరావు, వంశీ కేతినేని, ఎమ్మెల్యే జోగు రామన్న, ఎలిగంట్ సేల్స్ అండ్ మార్కెటింగ్‌కు చెందిన శ్రీనాథ్, పలువురు అంబులెన్సులను అందించారు.

# అందుబాటులోకి ధరణి సేవలు

## లాంఛనంగా ప్రారంభించిన సిఎస్ సోమేశ్
## తొలిరోజు 946 మంది రిజిస్ట్రేషన్ల కోసం నగదు చెల్లింపు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): రెవెన్యూశాఖలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. ప్రజలకు పారదర్శకంగా, సులభంగా సేవలు అందించాలనే లక్ష్యంతో తీసుకొచ్చిన ధరణి వెబ్‌పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ల సేవలను శంషాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సోమవారం ఉదయం లాంఛనగంగా ప్రారంభించారు. ధరణి సేవల పక్రియను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ వివరించారు. గత నెల 29న సీఎం కేసీఆర్ పోర్టల్‌ను ప్రారంభించగా.. ప్రస్తుతం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు మాత్రమే జరుగనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లా మినహా 570 మండలాల్లో రైతులకు ధరణి సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 1.48 లక్షల ఎకరాలకు సంబంధించి 59.46 లక్షల ఖాతాలు ధరణిలో నిక్షిప్తం అయ్యాయని స్పష్టం చేశారు. ఏకకాలంలో రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల పక్రియ కొనసాగుతుందని అన్నారు. తొలిరోజు 946 మంది రిజిస్ట్రేషన్ల కోసం నగదు చెల్లించారు. 888 మంది స్లాట్ బుక్ చేసుకున్నారని సోమేశ్ కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా మినహా 570 మండలాల్లో రైతులకు ధరణి సేవలు అందనున్నాయి. మీసేవా కేంద్రాల్లోనూ రూ.200 లు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లపై త్వరలోనే ప్రత్యేక నోటిఫికేషన్ ఇస్తామని ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా, ఎలాంటి అవినీతికి తావు లేకుండా స్పెషల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశామని చెప్పారు. వ్యవసాయేతర రిజిస్ట్రేషన్ల పక్రియ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

# జ్వాలా గుత్తా అకాడమీని ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 2: ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి జ్వాలా గుత్తా అకాడమీ ఆఫ్ ఎక్సలెన్సీని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు జ్యోతి ప్రజల్వన చేశారు. జ్వాలా గుత్తా అకాడమీని రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్‌లో ఏర్పాటు చేశారు. అద్భుతమైన సౌకర్యాలతో అకాడమీని ఏర్పాటు చేసిన జ్వాలా గుత్తాకు మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎందరో యంగ్ షట్లర్లకు జ్వాలా ప్రేరణగా నిలుస్తుందన్నారు. కొత్త స్పోర్ట్స్ పాలసీ ద్వారా ఎందరో ఛాంపియన్ ప్లేయర్స్ వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే నూతన క్రీడా పాలసీపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అవుతుందని చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రియాంక రాధాకృష్ణన్‌కు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,నవంబర్ 2: న్యూజిలాండ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ప్రియాంక రాధాకృష్ణన్‌కు రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. న్యూజిలాండ్‌లో మంత్రి స్థాయికి ఎదిగిన మొట్టమొదటి భారతీయురాలు ప్రియాంక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన న్యూజిలాండ్ ప్రధాని జసిందా అర్డెర్న్ కు కూడా కేటీఆర్ అభినందనలు తెలిపారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి జసిందా ఆర్డెర్న్ సోమవారం కొత్త మంత్రివర్గాన్ని ఆవిష్కరించారు. తాజాగా ఆ దేశ కేబినెట్‌లో ప్రియాంక చోటు దక్కించుకున్నారు.

ప్రియాంక రాధాకృష్ణన్ స్వస్థలం కేరళలోని ఎర్నాకుళం జిల్లా పరవూర్. రామన్ రాధాకృష్ణన్, ఉషా దంపతులకు ఆమె జన్మించారు. అనంతరం ఆ కుటుంబం చెన్నైలో స్థిరపడింది. ప్రియాంకా విద్యాభ్యాసం సింగపూర్, న్యూజిలాండ్‌లో కొనసాగింది. ఆ తర్వాత ఆమె... క్రైస్ట్‌చర్చ్‌కు చెందిన రిచర్డ్‌సన్ ను వివాహమాడింది. 2004 నుండి లేబర్ పార్టీలో చురుకైన పాత్రను పోషించారు. 2017లో తొలిసారిగా న్యూజిలాండ్ పార్లమెంటులో ప్రవేశించిన ప్రియాంక, వారసత్వ శాఖకు పార్లమెంటరీ ప్రైవేట్ కార్యదర్శిగా పనిచేశారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రిగా జసిందా అర్డెర్న్ రెండోసారి ఎన్నికయ్యారు. 83.7% కంటే ఎక్కువ ఓట్లు లెక్కించగా, ఆర్డెర్న్ యొక్క లేబర్ పార్టీ 49శాతం ఓట్లను గెలుచుకున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## చరిత్రలో నేటినిజం



కం॥ పేరు మువరనగధీరుని
పేరును కష్టించి గాంచిన ప్రియుత్తమ వాదినే
వీరుని "పృథ్వీ రాజుక
పూరు"ను -నే- దలచెద పరిపూర్ణుడు టుంచున్

( నవంబర్ 3 పృథ్వీరాజ్‌కపూర్ జయంతి..)

-రాధశ్రీ



సెల్: 9494481210

# మత ప్రచారంతో ప్రజలను రెచ్చగొట్టే యత్నంలో బిజెపి

## కేంద్ర ప్రభుత్వంతో సామాన్యులకు ఒరిగిందేమీ లేదు
## నోట్ల రద్దు, జిఎస్టీతో దేశ అభివృద్ధి ఆగిపోయింది
## శ్రీధర్ రెడ్డి పార్టీలో చేరిన సందర్భంగా బిజెపిని ఏకిన కెటిఆర్

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): కేంద్రం సామాన్యుడికి చేసిందేముందని కేంద్రంపై మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. నోట్ల రద్దుతో ఆర్థిక అభివృద్ధి ఆగిపోయిందని కేటీఆర్ చెప్పారు. కేటీఆర్ సమక్షంలో బీజేపీ నేత రావుల శ్రీధర్ రెడ్డి టీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని లెక్కలతో సహా చూపిస్తామని సవాల్ విసిరారు. ఆరేళ్లలో రూ.2.72 లక్షల కోట్ల పన్నులు కేంద్రానికి ఇచ్చామని, తెలంగాణకు వచ్చింది రూ.1,43,329 కోట్లేనని తెలిపారు. అన్ని పథకాలకు తమ డబ్బులే అని బీజేపీ నేతలు చెబుతున్నారని, బీజేపీ నేతల ఇంట్లో డబ్బులు దొరికితే మాత్రం తమవి కావంటున్నారని మండిపడ్డారు. ఆరేళ్లలో ఏ ఎన్నికలు వచ్చినా టీఆర్ఎస్‌దే విజయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. అయినా విపక్షాలు తీరు మార్చుకోవడం లేదని అన్నారు. ఇకపోతే బీజేపీ నేతలు ప్రజలకు భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. టీఆర్ఎస్ ఏం చేసిందో నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విద్వేషపు విత్తనాలకు తెలంగాణలో చోటు లేదన్నారు. ప్రతి మతానికి తెలంగాణలో చోటు ఉంటుందని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ధర్మంకాదని, మతం తమకు ఎప్పటికి ప్రచారాస్త్రం కాదని కేటీఆర్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో కొందరు మతం పేరుతో చిచ్చు పెడుతున్నారు. తెలంగాణ మట్టిలో పరమత సహనం ఉంది. విద్వేషపు విత్తనాలకు తెలంగాణలో స్థానం లేదు. విద్వేషాలను రెచ్చగొడితే ప్రజలే బుద్ధి చెప్తారని కెటిఆర్ హెచ్చరించారు. ఎవరి ధర్మాన్ని వారు ఆచరిస్తారు. కానీ ఒకరిని చిన్నగా చేసి చూపించకూడదు. అలా చేయడం మంచిది కాదు. మతం ప్రచార అస్త్రం కాదు.. దేశభక్తి ప్రదర్శన అస్త్రమూ కాదు.. దేశభక్తి మనకే ఎక్కువ ఉందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని సమస్యలు తొలగిపోయాయి. ఈ క్రమంలో ప్రతిపక్షాలకు ఏమీ సమస్యలు కనబడకపోవడంతో.. మతం, కులం పేరిట విధ్వంసక చర్యలకు పాల్పడేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని అందరూ గుర్తించాలన్నారు. కేసీఆర్ మీద తెలంగాణ ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలుపాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో ఎన్ని విన్యాసాలు చేసినా బీజేపీ ఆటలు సాగవని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అండగా ఉండే పార్టీ టీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వం తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నో ఎజెండాలు ఉంటాయి. కానీ కేసీఆర్‌కు ఉన్నది ఒకే ఎజెండా.. అది తెలంగాణ ప్రజల సంక్షేమమే. ఈ ఆరేళ్లలో ఎక్కడ ఏ ఎన్నిక వచ్చినా.. కేసీఆర్ నాయకత్వానికే జై కొడుతున్నారు. అయినప్పటికీ కొందరు కళ్లు తెరుచుకోవడం లేదు. టీఆర్ఎస్ పార్టీకి తామే ప్రత్యామ్నాయం అని అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ బీజేపీ ప్రచారం చేసింది. ఆ ప్రయత్నం బెడిసికొట్టింది. ఇప్పుడు కూడా అదే ధోరణిని అవలంబిస్తోంది అని కేటీఆర్ అన్నారు. ఆరేండ్లలో కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ రూ. 2 లక్షల 72 వేల కోట్లు ఇచ్చిందని తెలిపారు. కేంద్రం మాత్రం ఒక లక్ష 40 వేల 329 కోట్లు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి తీసుకోవడమే తప్ప ఢిల్లీ నుంచి ఏమీ ఇవ్వడం లేదు. కానీ మాటలేమో మొత్తం తావే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్ర రైతాంగానికి కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం చేసిందేమీ లేదు. నోట్ల రద్దుతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. కరోనా వల్ల లాక్‌డౌన్ విధించడంతో.. ఆర్థిక వ్యవస్థ మరింత కుదేలయింది. ఆర్థిక వ్యవస్థ విషయంలో ప్రపంచం ముందు దేశం తలదించుకునే పరిస్థితి ఏర్పడింది. నల్లధనం తెస్తామని చెప్పి.. నల్ల చట్టాలు తీసుకొచ్చారు. అగ్రికల్చర్ బిల్లులు, విద్యుత్ చట్టాన్ని తీసుకొచ్చి రైతులను చావుదెబ్బ కొట్టే చట్టాలు తీసుకువచ్చారు. రైతులు వద్దు.. కార్పొరేట్లు ముద్దు అన్న చందంగా కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. బీజేపీకి అన్ని వర్గాలు దూరమవుతున్నాయి. ఒంటెద్దు పోకడలతో మిత్రపక్షాలన్నీ దూరమయ్యాయి. కేసీఆర్ లాంటి బలమైన నాయకుడి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస యాదవ్, శ్రీనివాస గౌడ్,పార్టీలో చేరిన శ్రీదర్ రెడ్డి పాల్గొన్నారు.



# బిజెపి ప్రతిష్టకు గీటురాయి కానున్న ఎన్నికలు

నేటి నిజం
మంగళవారం 3-11-2020

దేశ వ్యాప్తంగా బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు, మధ్యప్రదేశ్, తెలంగాణలో దుబ్బాక ఉప ఎన్నికలు బిజెపి ప్రతిష్టకు గీటురాయిగా నిలవబోతున్నాయి. బీహార్‌లో తొలిదశ ఎన్నికలు పూర్తయ్యాయి. మరో రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మలిదశలో మంగళవారం 94 సీట్లకు, 7న మిగతా సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. అలాగే మధ్యప్రదేశ్‌లో కూడా 28 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. దుబ్బాకలో కూడా ఎన్నిక మంగళవారం జరుగనుంది. ఈ ఎన్నికల్లో బిజెపి ప్రతిష్టతో పాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న అధికార పార్టీలకు కూడా పరీక్ష లాంటిదే. బీహార్, మధ్యప్రదేశ్‌ల్లో అధికారం బిజెపి చేతిలో ఉంది. తెలంగాణలో మాత్రం టిఆర్ఎస్ చేతిలో ఉంది. ఇకపోతే దుబ్బాకలో గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపి హైప్ క్రియేట్ చేసింది. దుబ్బాకలో గెలుస్తామన్న భ్రమలు కల్పిస్తోంది. ఈ ఎన్నికలు పూర్తయి 10న కౌంటింగ్ జరిగి ఫలితాలు ప్రకటించనున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బిజెపిపై వ్యతిరేక పవనాలు వీస్తున్న దశలో ఈ ఎన్నికలు బిజెపి సమర్థతకు పరీక్ష కాబోతున్నాయి. అలాగే దుబ్బాక ఉప ఎన్నిక కూడా అధికార పార్టీ సమర్థతకు పరీక్ష పెట్టనుంది. ఇక్కడ గెలిస్తే టిఆర్ఎస్ పరువు నిలుస్తుంది. ఒకవేళ బిజెపి గెలిస్తే ఆ పార్టీకి తెలంగాణలో పునాది పడ్డట్లు అవుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కొత్త ఉత్సాహం ఆ పార్టీలో కనిపిస్తుంది. సాధారణంగ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నేతలే గెలుస్తారు. దుబ్బాకలో అధికార పార్టీకి ఉన్న ఇమేజ్‌కు తోడు, రామలింగారెడ్డి సెంటిమెంట్ కూడా సుజాతకు కలసి రానుంది. ఇకపోతే బీహార్ ఆసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ నాటకీయ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. అధికార కూటమిలోని లోక్‌జనశక్తి పార్టీ(ఎల్‌జెపి) ఎన్‌డిఎ నుండి బయటకు వెళ్లిపోవడంతో అక్కడి రాజకీయాలు రంజుగా మారాయి. మరోవైపు లాలూ తనయుడు తేజస్వీ యాదవ్ కూడా ప్రచారంలో దూసుకుని పోతున్నారు. నితీశ్ కుమార్‌కు ఆ యువనేత ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఇకపోతే దివంగత కేంద్రమంత్రి రామ్ విలాశ్ పాశ్వాన్ తనయుడు చిరాగ్ పాశ్వాన్ వేరుకుంపటి పెట్టి ప్రత్యేక పోరాడుతున్నారు. అయితే బిజెపికి మద్దతు పలుకు తూనే.. తమ పోరంతా ముఖ్యమంత్రి నితిశ్‌కుమార్ నేతృత్వంలోని జెడియుతోనే అని తెలిపారు. జెడియుతో ఏర్పడ్డ సైద్దాంతికపరమైన వైరుధ్యాల వల్ల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి నుండి బయటకు వచ్చి.. ఒంటరిగా పోటీ చేయాలని భావిస్తున్నట్లు చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. అదేవిధంగా ఎన్నికల అనంతరం బిజెపి-ఎల్‌జిపి ప్రభుత్వం ఏర్పడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేసింది. ఇకపోతే తమ అనుకున్న మేరకు ఫలితాలు వస్తే నితీశ్‌కు చెక్ పెట్టాలన్న ఆలోచనలో బిజెపి ఉన్నట్లు బహిరంగానే కనిపిస్తోంది. ఓ వైపు చిరాగ్,మరోవైపు తేజస్వి ఏ మేరకు సత్తా చాటుతారన్నది చూడాలి. తాజా రాజకీయాలు, కరోనా ప్రభావం, దేశ ఆర్థిక పరిస్థితి, రోడ్డున పడ్డ ఉద్యోగులు, ఉపాధి కోల్పోయిన ప్రజలను గమనిస్తే...బిజెపిక పరిస్థితులు అంతగా బాగా లేవన్న ప్రచారం ఉంది. అలాగే నితీశ్ కుమార్ పాలనపైనా సర్వత్రా విమర్శలు ఉన్నాయి. అధికార కూటమిపై ఉన్న ప్రజా వ్యతిరేక ఓటును చీల్చేందుకే ఎల్‌జెపిని బిజెపి కావాలనే పక్కకు తప్పిం చిందన్న వాదన బలంగా వినిపిస్తోంది. మరోవైపు ఎన్నో ఏళ్ల నుండి ముఖ్యమంత్రి పదవిని అంటిపెట్టుకున్న నితీష్‌పై బీహార్ బిజెపి నేతలు గుర్రుగా ఉన్నారు. ఇకపోతే కరోనా కారణంగా కోట్లాది కుటుంబాలు ఆర్థికంగా దివాళా తీసాయి. కరోనాపై సర్కార్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకో లేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే ప్రజలకు ప్రభుత్వం అండగా లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ దశలో ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పును ఇస్తారన్న చర్చ సాగుతోంది. కరోనా ప్రభావం ప్రజలను భయాం దోళనకు గురిచేసిందని, వేల సంఖ్యలో పాజిటివ్‌కు గురికాగా, మరెందరో ప్రాణాలు కూడా కోల్పోయారు. వైరస్ మహమ్మారి పూర్తిగా నశించిపోయే

వరకు అహర్నిశలు పాటుపడతామని, కరోనా సోకకుండా వ్యాక్సిన్‌పై ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు జరుగుతు న్నాయని చెప్పారు. ఈ ఏడాది చివర్లోగా వ్యాక్సిన్ మార్కెట్‌లో విడుదల అవుతుందని ఆశిస్తున్నారు. ఈ దశలో కరోనా ప్రభావం కూడా బిజెపి పాలనపై తప్పకుండా కనిపించనుంది. అలాగే మధ్యప్రదేశ్‌లో ఉప ఎన్నికల్లో సింధియా ప్రభావం ఏ మేరకు ఉంటుందన్నది కూడా తెలియనుంది. ఇక దుబ్బాక విషయానికి వస్తే గతంలో ఎప్పుడూ లేనంతగా టిఆర్ఎస్ వ్యతిరేకత ఈ ప్రచారంలో కనిపించింది. రాష్ట్రంలో తుగ్లక్ పాలన చేస్తున్న సీఎం కేసీఆర్ కు గుణపాఠం చెప్పాలని దుబ్బాక ఓటర్లు ఎదురు చూస్తున్నారని అంటూ బిజెపి, కాంగ్రెస్‌లు ప్రచారం చేపట్టాయి. ఈ రెండు పార్టీలు చెమటోడ్చి ప్రచారం చేశాయి. దుబ్బాకలో డబ్బులు పంచి ఎలాగైనా గెలవాలని టీఆర్ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందిన ఈ రెండు పార్టీల నేతలు మండిపడుతున్నారు. దుబ్బాక ప్రజలు టీఆర్ఎస్‌ను ఓడించాలని డిసైడ్ అయ్యారన్న ప్రచారం ఉధృతం చేశారు. ఇక అధికార పార్టీ తరఫున మంత్రి హరీష్ రావు అన్నీ తానై ప్రచారం చేపట్టారు. కెటిరా÷-, కెసిఆర్, కవితలు ఈ ప్రచారానికి దూరంగా ఉన్నారు. వీరంతా ప్రచారంలో దూరంగా ఉండి గెలవడం ద్వారా తమ పార్టీ ఇమేజ్‌ను పెంచుకోవాలని చూస్తున్నారు. గెలిస్తే పార్టీ ఇమేజ్..ఓడితే హరీష్ రావు అసమర్థతగా చిత్రీకరించే ప్రయత్నాలు ఉండనే ఉన్నాయి. దుబ్బాక గెలుపును భుజానపై వేసుకున్న హరీష్ రావు నిజంగానే రాత్రింబవళ్లు పనిచేసారు. ఊరూరా ప్రచారం చేపట్టారు. తానే దుబ్బాక అభివృద్ధికి ముందుడి నిలబడతానన్నారు. ఇలా అన్ని పార్టీలో గెలవడానికి కావలసిన ఎత్తులు వేసాయి. అయితే ప్రజలు ఎవరిని ఎత్తుకుంటారో..ఎవరిని చిత్తు చేస్తారో చూడాలి. మొత్తంగా దుబ్బాక కూడా బిజెపి ప్రచారానికి ప్రతిష్టగా నిలవబోతున్నది. దేశంలో బిజెపికి ఉన్న ఆదరణ ఏపాటిదో కూడా తేలనుంది.

## భర్త రాజకీయ వారసత్వం కోసం యత్నం

### సుజాతక్కను ప్రజలు ఆదరిస్తారా లేదా అన్న చర్చ

సిద్దిపేట,నవంబర్2(ఆర్ఎన్ఎ): రామలింగారెడ్డి రాజకీయాల్లో ఉండగా ఏనాడూ రాజకీయ వ్యవహారాలప ఆసక్తి చూపని ఆయన భార్య ఇప్పుడు దుబ్బాకలో టిఆర్ఎస్ అధ్యర్థిగా తన అదృష్టాన్ని పరిక్షించు కోబుతన్నారు. ఉద్యమం నుంచి వచ్చిన రామలింగారెడ్డి నిఖార్సయిన నేతగా ఎదిగి ప్రజల మన్ననలు పొందారు. రామలింగారెడ్డి ఆకస్మిక మరణంతో ఇప్పుడామె భర్త రాజకీయ వారసత్వాన్ని అందుకునే క్రమంలో పోరాటంలోకి దిగారు. కెసిఆర్, తెలంగాణ సెంటిమెంట్‌కు తోడు భర్తపోయిన పుటటెడు దుఃఖంలో సుజాతక్క ముందుకొచ్చింది.. ప్రజలు అశీర్వదించి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాని ప్రజలను అర్థించారు. గడపగడపకూ ఆమె ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. టీఆర్ఎస్‌ది రైతు ప్రభుత్వమని, రైతును రాజును చేయాడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం కరెంట్ కష్టాలతో అల్లాడిందని, ఇప్పుడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బోర్ల వద్ద మీటర్లు బిగించి బిల్లులు వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నదని నేతలతో పాటు తనూ చెప్పి ఓట్లు అర్థించింది. ఉప ఎన్నికలో ఆ రెండు పార్టీలకు డిపాజిట్ దక్కకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రచారంలో పాల్గొన్న నేతలంతా అన్నారు. రైతులకు ఉచితంగా 24గంటల విద్యుత్ ఇస్తున్న టీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా 24గంటల కరెంట్ ఇవ్వడం లేదని, అలాంటి పార్టీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు. లింగన్న ఆశయాలను కొనసాగించేందుకు మీ ముందుకు వచ్చిన సుజాతమ్మను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. తనను కెసిఆర్ ఎంపిక చేశారని, ఆయన అడుగు జాడల్లో నడుస్తానని ప్రకటించారు. మొత్తంగా ఇంటిపట్టున ఉన్న సుజాత భర్త రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటారా, అందుకు ప్రజలు ఔనంటారా అన్నది నేటి పోలింగ్ ద్వారా ప్రజలు తేల్చనున్నారు.

## రైతుల సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే

జగిత్యాల,నవంబర్2(ఆర్ఎన్ఎ): రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతు సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. గతంలో కరోనా కారణంగా గ్రామాల్లోనే ధాన్యం కొనుగోళ్లు జరగ్గా, ఇప్పుడు అదే పద్ధతిలో మళ్లీ గ్రామాల్లో కొనుగోళ్లకు ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. రైతువేదికలతో రైతుల్లో మార్పు రానుందని, వారు తమకుతాముగా చర్చించుకునే అవకాశం వచ్చిందన్నారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు లాభం పొందాలన్నారు. వద్దన్నా మక్కలు వేసినా సిఎం కెసిఆర్ పెద్ద మనసుతో కొనుగోళ్లకు అంగీకరించారని అన్నారు. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్ర ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులు పండిస్తున్న సన్నరకం వరికి మద్దతు ధర రూ.2500 కేటాయించాలని పలువురు కోరగా రైతుల సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు.

## రాష్ట్రానికి 1500 కోట్లు మంజూరు చేయాలి




మారేడ్‌పల్లి, నవంబర్2: రాష్ట్రానికి రూ.1500 కోట్లు వెంటనే మంజూరు చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లో ఆదివారం నిర్వహించిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సర్వసభ్య సమావేశంలో మంత్రి మాట్లాడారు. వరదలతో దెబ్బతిన్న మౌళిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు రూ.1000 కోట్లు, బాధితులను ఆదుకునేందుకు రూ.500 కోట్లను విడుదల చేయాలని అన్నారు. మతాలు, దేశ రక్షణ విషయాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసే బీజేపీలాంటి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. దుబ్బాకలో పోలీసులకు అడ్డం గా దొరికిపోయినా బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. దుబ్బాకలో ఇప్పటికే టీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని, దాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఢిల్లీ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేని బీజేపీ ఎంపీ లు, నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, తాము అంతకంటే ఎక్కువగా తిట్టగలమని హితవు పలికారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు ఉన్న కబోదులుగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. 40 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో స్పష్టం చేయాలని కాంగ్రెస్ నాయకులకు మంత్రి సవాల్ విసిరారు. సికింద్రాబాద్ నుంచి ఎంపీగా గెలిచి సంవత్సరంన్నర అవుతున్నా కేంద్రమంత్రిగా పని చేస్తున్న కిషన్‌రెడ్డి నియోజకవర్గ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని అన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

# భారతీయుల అభాగ్య జీవనశైలితోనే కరోనా కట్టడి..!

(ఇటీవల భారత శాస్త్రీయ & పారిశ్రామిక పరిశోధనా మండలి, సియస్ఐఆర్ వెల్లడించిన ఆసక్తికర పరిశోధనా ఫలితాలు ఆధారంగా)

భారత్‌లో కరోనా వైరస్ విష ప్రభావం తక్కువగా ఉండడానికి, కోవిడ్-19 వల్ల అతి స్వల్ప మరణాల రేటు నమోదు కావడానికి కారణంగా మన భారతీయుల సరళ జీవనశైలి ఉపయోగపడుతోందని ప్రతిష్టాత్మక 'భారత శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనా మండలి, సియస్ఐఆర్ నిర్వహించిన పరిశోధనల్లో తేలడం దేశవాసులకు కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు టెంపరితనంగల డొనాల్డ్ ట్రంప్ నోటి దురుసుతో 'ఇండియా ఓ మురికి కూపం (ఇండియా ఈజ్ ఫిల్దీ)' అని ఎగతాళి చేయడం మనం ఇంకా మరిచి పోలేదు. అధిక జనాభా, నిరుద్యోగం, పేదరికం లాంటి తీవ్ర సమస్యలతో సతమతం అవుతున్న ఇండియాలోని గ్రామీణ మరియు పట్టణ మురికివాడల్లో పుట్టిన పిల్లలు అపరిశుభ్ర పరిసరాలు, మట్టిలో ఆడుకోవడం, అరకొర పోషకాహారంతో ఎదగడం జరుగుతున్నది. ఈ దురవస్థల నడుమ జీవితాలను గడుపుతున్న దేశ ప్రజల శరీరంలో వైరస్ వ్యతిరేక వ్యాధినిరోధకశక్తి బలపడుట జరుగుతున్న కారణంగా 'భారత్‌కు సమస్యల శాపంలో కరోనాను నిలువరించే వరం (బ్లెస్సింగ్ ఇన్ డిస్‌గైజ్)' లా మారిందని విశ్లేషిస్తున్నారు. కోవిడ్-19 విజృంభించిన అకాలం సందర్భంగా కరోనా వైరస్ దుష్ప్రభావం భారతీయుల్లో బలహీనపడడానికి వారు ఎదిగిన అపరిశుభ్ర పరిసరాలు మరియు వాతావరణమే పరోక్షంగా సహకరిస్తున్నదని తాజా పరిశోధనా ఫలితాలు వెల్లడిస్తున్నాయి. భారతీయ నిరుపేదలు వ్యాధికారక పరాన్నజీవులు మరియు బాక్టీరియాలు సోకడంతో పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారని, వీటి వల్లనే వారి శరీరం గట్టి పడి రోగనిరోధక శక్తిని పొందారని తెలుపుతున్నారు. ఇలాంటి సూక్ష్మజీవుల బారిన పడని అభివృద్ధి చెందిన దేశాల ప్రజలు సున్నితంగా ఎదుగుతూ, స్వయం-నిరోధక శక్తికి దూరంగా పెరుగుట వల్ల, కరోనా వైరస్‌ను తట్టుకునే స్థితిలో లేరని వివరిస్తున్నారు. ఇలాంటి ధనిక దేశాలకు చెందిన కోవిడ్-19 రోగుల్లో నెలకొన్న సున్నిత వ్యాధినిరోధకత వల్ల 'సైటోకైన్ స్టార్మ్'తో ప్రాణాపాయం పెరుగుతోందని నిర్ధారణకు వచ్చారు. అభివృద్ధి చెందిన దేశాలైన ఇటలీలో 8.8 శాతం, యూకెలో 6.0 శాతం, స్వీడెన్‌లో 5.7 శాతం, అమెరికాలో 2.7 శాతం కరోనా మరణాల రేటు నమోదైన క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలిచిన ఇండియాలో మాత్రం 1.5 శాతం మాత్రమే ఉండడం ఆలోచించదగిన పరిణామంగా గుర్తించాలి. అమెరికాలో 9.3 మిలియన్ కేసుల్లో 2.4 లక్షల మరణాలు జరుగగా, ఇండియాలో 8.2 మిలియన్ల కేసుల్లో 1.2 లక్షల మరణాలు జరగడం గమనించదగిన అంశంగా గుర్తించాలి.

సియస్ఐఆర్ డైరెక్టర్ శేఖర్ మండే వివరాల ప్రకారం అధిక జిడిపి మరియు సగటు ఆయుర్దాయం కలిగిన అభివృద్ధి చెందిన దేశాలలో మాత్రమే కోవిడ్-19 రోగంతో ఎక్కువగా చని పోతున్నారని తేలింది. చిన్నతనం నుండే వ్యాధికారక సూక్ష్మజీవులతో సహజీవనం చేస్తున్న పేదల శరీరాల్లో రోగాలను తట్టుకునే సామర్థ్యం (ఆంటీబాడీలు) పెరగడం జరుగుతున్నదని తేలుతోంది. సియస్ఐఆర్ పరిశోధనల్లో 106 దేశాలకు చెందిన సమాచారాలను క్రోడీకరించడం జరిగింది. కోవిడ్-19 వ్యాధితో సంక్రమణ వ్యాధులు కాని బిపి, షుగర్, గుండె సంబంధ రుగ్మతలు ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయని విశ్లేషించారు. మానవ అభివృద్ధి సూచికలో ముందున్న దేశాల 65 ఏండ్లకు పైబడిన యోవృద్ధులకు కోవిడ్-19 ప్రమాదం అధికంగా కనిపిస్తున్నదని నిర్ధారించారు. అపరిశుభ్ర వాతావరణంలో పెరగడం భారతీయులకు శాపమే అయినప్పటికీ, కరోనా వైరస్‌ను నిలువరించగల రోగనిరోధకత బలపడటం సంతోషించదగిన పరిణామంగా భావించాల్సిందే అని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

దీనికి తోడుగా వాయు మాధ్యమం ద్వారా కరోనా వైరస్ ప్రసారం కావడం అనే అంశాన్ని కూడా సియస్ఐఆర్ లోతుగా పరిశోధించింది. ప్రపంచవ్యాప్తంగా 200లకు పైగా శాస్త్రజ్ఞుల పరిశోధనలను ఆధారంగా చేసుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లు గాలి ద్వారా కరోనా వైరస్ కొంత దూరం ప్రసారం కాగలదని, దీని వల్ల కోవిడ్-19 రోగులు తుమ్మినపుడు లేదా దగ్గినపుడు వెలువడే వైపస్‌గల సూక్ష్మ బిందువులు ఇతరులకు సోకే అవకాశం ఉన్నదని తేలింది. ఈ ద్రవ బిందువులు గాలిలో ఎక్కువ కాలం మనకలుగుతాయని, ఆరడుగుల కన్న ఎక్కువ దూరం వ్యాపించగలవని, తరువాత నేలపై పడిపోతాయని వివరించారు. ఈ రకమైన గాలి ద్వారా వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి మాస్కులు ధరించటంతో పాటు గుంపులుగా దగ్గర దగ్గరగా నిలబడకుండా సామాజిక దూరాలు పాటించాలని శేఖర్ మండే సూచిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పోల్చితే వెంటిలేషన్ సరిగా లేని గదుల్లో గాలి ద్వారా వైరస్ వ్యాప్తి సులభంగా జరుతుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో వైరస్ అన్ని వైపులకు వ్యాపించడంతో గాఢత తగ్గడం మరియు ఎండలో కరోనా వైరస్ కొంత నశించడం కూడా జరిగి, దాని ప్రభావం తగ్గుతుందని తేల్చారు. అలాగే గాలి ప్రసరించని గదుల్లో గడిపే వారు విధిగా చేతులను తరుచుగా శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. కరోనా వైరస్ విశ్వవ్యాప్తంగా సెకండ్ వేవ్‌గా వ్యాపించడం జరుగుతున్నదని, ఈ వాస్తవాలను గమనించి టీకా వచ్చే వరకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండడం అనివార్యమని మరువరాదు. ఇప్పటికే ఇంగ్లాండ్ ప్రభుత్వం మరోసారి నవంబర్ 04 నుండి డిసెంబర్ 02, 2020 వరకు లాక్‌డౌన్ విధించడం పరిస్థితి తీవ్రతను ప్రకటిస్తున్నాయి. మరమ్మారికి వ్యాక్సీన్ రావడమే పరిష్కారమని, అప్పటి దాకా సామాజిక క్రమశిక్షణ పాటిస్తూ సురక్షితంగా ఉండడం ఏకైక మార్గమని నమ్ముదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి: మంత్రి అల్లోల

నిర్మల్ , నవంబర్ 2: గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర గిరిజన సహకార సంస్థ(టీఎస్‌జీసీసీ) ఆధ్వర్యంలో రూ. కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సబ్బుల తయారీ పరిశ్రమను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశ్రమల స్థాపనతో గిరిజనులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. గిరిజన మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అటవీ ఉత్పత్తులను సేకరించిడమే కాకుండా గిరిజనులతోనే ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహించి వారి ద్వారానే మార్కెటింగ్ చేయించి వచ్చే ఆదాయాన్ని వారికే చెందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గిరి తేనె, సహజ సిద్ధమైన సబ్బులు, షాంపూలు, శానిటైజర్ల తయారీతో బహిరంగ మార్కెట్‌లో జీసీసీ తనదైన ముద్ర వేసిందన్నారు.

అనంతరం గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో కలిసి గిరి తేనె ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డా. క్రిష్టినా జెడ్ చోంగ్తు, ఊట్నూరు ఐటీడీఏ పీవో భవేశ్ మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఇంచార్జి డీఆర్వో రాథోడ్ రమేష్, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

### - భారీగా మోహరించిన పోలీసులు

కాకినాడ, నవంబర్2 (ఆంఎన్ఎ):తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. రాజుగారికోటకు రెరడు వైపులా భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. ఏలేరు రెరడవ దశ ఆధునీకరణ పనులు వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే వర్మ పాదయాత్ర తలపెట్టారు. అయితే కోవిడ్ నిబంధనల పేరుతో అధికారులు, పోలీసులు మాత్రం ఆయన పాదయాత్రకు అనుమతివ్వలేదు. ప్రస్తుతం టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నిర్బంధంలో ఉన్నారు. ఆయనతో పాటు పలువురు తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు కూడా ఉన్నారు. పోలీసుల తీరుపై టీడీపీ నేతలు, కార్యకర్తలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. గాంధీ మార్గంలో ఏలేరు రైతుల కోనం తలపెట్టిన పాదయాత్రను అడ్డుకోవడం దారుణమన్నారు.

## తెలంగాణలో ఎమ్మెల్సీలపై ఎదురుచూపు

### -దుబ్బాక ఉప ఎన్నిక ఫలితం తర్వాతనే నిర్ణయం?

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలంగాణలో అధికారపార్టీ నేతలను 4 నెలలుగా మూడు పదవులు ఊరిస్తున్నాయి. అవి ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియదు. అదిగో ఇదిగో అంటూ రకరకాలుగా ప్రచారం జరుగుతోంది. అనేకమంది పేర్లు చర్చలోకి వచ్చాయి. అయితే దుబ్బాక ఉప ఎన్నిక ముగిసాకనే దీనిపై సిఎం కెసిఆర్ ఏదైనా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం టీఆర్ఎస్ దృష్టి అంతా దుబ్బాక ఉప ఎన్నికపై ఉంది. ఇదే సమయంలో గ్రేటర్ ఎన్నికపైనా కన్నేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహంపైనా గులాబీ అధినేత ఫోకస్ పెట్టారు. దుబ్బాక ఉప ఎన్నిక తర్వాత గవర్నర్ కోటా ఎమ్మెల్సీపై ప్రకటన ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ శాసనమండలిలో గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఆగస్టు నెల నుంచే వీటిపై టీఆర్ఎస్‌లో ప్రయత్నాలు మొదలుపెట్టారు. నాయిని నర్సింహారెడ్డి బతికుండగానే మరోమారు ఆయనకు ఛాన్స్ ఇస్తారన్న ప్రచారం కూడా సాగింది. కొందరు నేరుగా సీఎం కేసీఆర్‌ను కలిసి ఎమ్మెల్సీని చేయాలని కోరారు. మరికొందరు కేటీఆర్‌ను కలిసి తమ మనసులో మాట వెల్లడించారు. అయితే ఎవరికి ఛాన్స్ ఇస్తున్నారన్న విషయంలో పార్టీ అధిష్ఠానం ఎక్కడా బయటపడలేదు. దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన కర్నె ప్రభాకర్, గోరటి వెంకన్నల పేర్లు అదే పనిగా ప్రచారంలో ఉన్నాయి. ఈ ముగ్గురిలో దేశపతి, గోరటి పేర్లు బలంగానే వినిపిస్తున్నా.. మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కర్నె కోరుతున్నట్లు సమాచారం. అధినేతల ప్రసన్నం కోసం ప్రయత్నాల్లో ఉన్నారని సమాచారం. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కర్నెకు ప్రభుత్వ విప్‌గా కూడా అవకాశం ఇచ్చారు. అయితే మళ్లీ ఆయన్ని ఎమ్మెల్సీని చేస్తారా లేదా అన్నది అధినేత నిర్ణయాన్ని బట్టి ఉంటుంది. పార్టీలోని మరో వర్గం మాత్రం కర్నెకు అధిష్ఠానం నుంచి హామీ దక్కిందనే ప్రచారం మొదలుపెట్టింది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో చాలా మంది టీఆర్ఎస్‌లో చేరారు. వారికి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి ఉన్నారు. అలా హామీలు పొందిన వారిలో ఎవరిని ఎంపిక చేస్తారో.. ఎవరికి పిలుపు వస్తుందో అంతుచిక్కడం లేదని అంటున్నారు. ఈ మూడు సీట్ల విషయంలో టీఆర్ఎస్ అధినేత వడపోతలేంటనేదీ ఉత్కంఠగా మారినట్టు చెబుతున్నారు. ఇప్పటి వరకూ ప్రచారంలో ఉన్నవారు కాకుండా కొత్తవారిని ఎంపిక చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదనే ప్రచారం ఉంది. మొత్తంగా మూడు ఎమ్మెల్సీల్లో ఎవరు అదృష్టవంతులో చూడాలి.

## రైతులను ఆదుకోవడంలో టీఆర్ఎస్ విఫలం: రమణ

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగాపూర్, మిట్టకోడురు గ్రామాల్లో భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రమణ పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ కుటుంబానికి దుబ్బాక ఎన్నికలపై ఉన్న ప్రేమ భారీ వర్షాలతో నష్టపోయిన రైతులపై లేదని వ్యాఖ్యానించారు. నియంత్రిత పంట విధానం పేరిట ప్రభుత్వం రైతులతో నిర్బంధంగా పంటలు వేయించిందని.. ఇప్పుడు ఆ పంటలు నష్టపోయిన రైతులను పట్టించుకోవడం లేదని విమర్శలు గుప్పించారు. భారీ వర్షాలతో రైతులు నష్టపోతే కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. 18 లక్షల ఎకరాల్లో రైతులు పంట నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక ఇచ్చిందని వెంటనే నష్టపోయిన రైతులనూ ఆదుకోవాలని రమణ డిమాండ్ చేశారు. లేదంటే రైతు సంఘాలను ఏకం చేసి టిడిపి తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేసీఆర్ సర్కార్‌ను ఎల్ రమణ హెచ్చరించారు.

## అమరావతి, పోలవరంలు రాష్ట్రానికి 2కళ్లు

### ఈ రెంటి విషయంలో వైకాపా తప్పటడుగులు

### గతాన్ని వివరించిన చంద్రబాబు

అమరావతి,నవంబర్2(ఆర్ఎన్ఎ): రాష్ట్రానికి పోలవరం,అమరావతి రెండు కళ్లని టిడిపి అధ్యక్షులు, శాసనసభ ప్రధాన ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ రెంటి విషయంలో వైకాపా సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. పోలవరంపై పలు అంశాలను ప్రస్తావించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం పనులు శరవేగంగా చేయించాం, టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాం. విభజనలో హైదరాబాద్ తెలంగాణకు వెళ్లింది కాబట్టి రాజధాని లేని ఏపికి ఆర్థికంగా వెసులుబాటు ఇవ్వడానికి సహకరిస్తామని, జాతీయ ప్రాజెక్టుగా పోలవరాన్ని మేమే కడతాం అని కేంద్రం హామీ ఇచ్చింది, ఏపి రీఆర్గనైజేషన్ యాక్ట్ లో దానినే పెట్టారు. పోలవరం అనేది 4 రాష్ట్రాలకు ఉపయోగపడే బహుళార్ధక సాధక ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 7.20 లక్షల ఎకరాలకు సాగు నీరు, 29 లక్షలమంది ప్రజలకు తాగు నీరు, 960 మెగా వాట్ల విద్యుత్ అందుతుంది. 194.60 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవచ్చు. దక్షిణభారత దేశంలో మిగులు జలాలు అధికంగా ఉండేది గోదావరిలో మాత్రమే అని గుర్తు చేశారు. ప్రతి ఎకరాకు నీరు ఇవ్వవచ్చు, కరవును పూర్తిగా దూరం చేయవచ్చు, రాయలసీమను రతనాలసీమ చేయవచ్చన్నారు. పోలవరం పనులు ఆలస్యం అవుతున్న సందర్భంలో పట్టిసీమ ద్వారా కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం చేశాం. 5 నదుల అనుసంధానం చేసి పక్క రాష్ట్రాల వారికి కూడా నీరందించే విధంగా ప్రణాళికలు రూపొందించాం. దేశంలో 10 రాష్ట్రాల్లో 15 జాతీయ ప్రాజెక్టుల పనులు నత్తనడకన నడుస్తున్నాయి. కాని పోలవరం ప్రాజెక్టు పనులు అనతి కాలంలోనే 70పైగా పూర్తి చేశాం. పోలవరం పనుల పురోగతిని చూసి నితిన్ గడ్కరీ అభినందనలు తెలిపారు. ఎప్పటికప్పుడు ఏమేం చేశామో కేంద్రానికి సమాచారమందించి వారి సహకారంతో నిధులు రాబట్టగలిగామని అన్నారు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభలో మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం తీసుకువచ్చామని, దీని ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెరిగిందని, వీటన్నింటికి మేమే ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ క్యాబినెట్ లో 7 ముంపు మండలాలను విలీనం చేస్తూ 2014 కంటే ముందు పోలవరంపై పెట్టిన ఖర్చును రాష్ట్ర వాటాగా తీసుకొని మిగిలిన డబ్బులు ఇస్తామని చెప్పారు. 2014లో టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత, రాష్ట్ర విభజన కంటే ముందే 7 ముంపు మండలాలను ఏపిలో కలపాలని వెంకయ్యనాయుడు, నరేంద్ర మోడీలను కోరాను. విభజన తరువాత మండలాలను కలపాలంటే మళ్లీ ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు జరపాలి, చాలా సమస్యలు వస్తాయని చెప్పి ముందు చూపుతో 7 ముంపు మండలాలను ఏపీలో కలపాలని కోరాను. దీనిపై అప్పట్లో రాజ్ నాథ్ సింగ్ తదితరులు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కలిసి ఆర్డినెన్స్ తెచ్చేలా చొరవ చూపారు.

# కరాటేను సీ కేటగిరీ నుంచి ఏ కేటగిరీలో చేర్చాలని

## తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే రాష్ట్ర అధ్యక్షుడు పూరం వెంకటేశం




రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి):సి కేటగిరీ నుంచి ఏ కేటగిరీ చేర్పించాలని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే రాష్ట్ర అధ్యక్షుడు పూరం వెంకటేశంకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు గుర్తింపు లభించిన సందర్భంగా హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

కరాటేను స్పోర్ట్స్ కోటాలో చేర్చాలని పూరం వెంకటేశ్?? డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా లిఖా తారాను, జాతీయ ప్రధాన కార్యదర్శిగా రాజినిష్ చౌదరిని ఎన్నుకొన్నట్లు ఆయన వెల్లడించారు. కరాటేను కేంద్ర ప్రభుత్వం మూడు గ్రూపులుగా విభజించిందన్న ఆయన.. కరాటేను ప్రతి స్కూల్లో సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలని కోరారు. తద్వారా కరాటే మాస్టర్లలకు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు ,రాజన్న సిరిసిల్ల జిల్లా కరాటే అధ్యక్షులు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కరాటే క్రీడను ప్రభుత్వం ప్రోత్సహించాలని , కరాటే మాస్టర్ లు విద్యార్థులకు రాష్ట్ర, జాతీయస్థాయిలో మెడల్స్ సాధించుటకు కృషి చేయాలని అన్నారు. కోరారు .తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీనివాస్ , కోశాధికారి వి .నరేందర్ ,రాజన్న సిరిసిల్ల ప్రధాన కార్యదర్శి ఎం .ఏ మన్నాన్ పాల్గొన్నారు

# శివరాజ్‌సింగ్, సింధియాలకు పరీక్ష

## మధ్యప్రదేశ్‌లో నేడు 28 స్థానాల్లో ఉప ఎన్నికలు

భోపాల్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలంగాణలో దుబ్బాకతో పాటు మధ్యప్రదేశ్‌లో మూడో తేదీన 28 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిన జ్యోతిరాదిత్య సింధియాకు చెందిన 25 మంది ఎమ్మెల్యేల రాజీనామాలతోపాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలు చనిపోవడంతో 28 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలందరికీ బిజెపి సీట్లు ఇచ్చింది. దీంతో ఈ సీట్లలో ఇప్పటి వరకు ఉన్న బిజెపి నేతలు అసంతృప్తిలో ఉన్నారు. తమకు కాకుండా కాంగ్రెస్ నుండి వచ్చిన వారికి టిక్కెట్లు ఎలా ఇస్తారని వీరు బిజెపి నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఆరు సీట్లలో బిజెపి నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ టిక్కెట్ పైనా లేదా సమాజ్‌వాది పార్టీ టిక్కెట్ పైనో పోటీ చేస్తున్నారు. కొన్ని చోట్ల అసంతృప్తికి గురైన బిజెపి నేతలు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఇప్పటివరకు ప్రత్యర్థులుగా ఉన్న సింధియా గ్రూపు ఎమ్మెల్యేలతో కలిసి పనిచేయలేక స్థానిక బిజెపి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కొన్ని చోట్ల బిజెపి కార్యకర్తలు ఎటువంటి పార్టీ కార్యక్రమాల్లో పాల్గనకుండా మౌనంగా ఉండిపోయారు. పార్టీలో నెలకొన్న ఈ అసంతప్తులు సిఎం శివరాజ్‌సింగ్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. 2018 ఎన్నికల్లోనూ పార్టీలో అంతర్గత కుమ్ములాటల వల్ల 50 సీట్లను ఓడిపోయారు. ఇప్పుడు కూడ పరిస్థితి అంతకన్నా భిన్నంగా లేదు. దీంతో తమ పార్టీ నేతలను, కార్యకర్తలను నయానో భయానో దారిలోకి తెచ్చుకునేందుకు బిజెపి అగ్రనాయకత్వం ప్రయత్నించింది. మనం అధికారంలో ఉంటేనే గౌరవం, లేకుంటే ఎవ్వరికీ గౌరవం దక్కదంటూ శివరాజ్‌సింగ్ పార్టీ నేతలను హెచ్చరించారు. మరోవైపు ఈ రాష్ట్రం నుండి కేంద్ర కేబినెట్‌లో ఉన్న నరేంద్రసింగ్ తోమర్ పార్లమంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల స్థానాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో సిఎం శివరాజ్‌సింగ్ చౌహన్ బిజెపి కేడర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ తన నియోజకవర్గం కింద ఉన్న స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించలేకుంటే కేంద్రమంత్రి తోమర్ తన ముఖాన్ని ప్రధానమంత్రికి ఎలా చూపించగలడంటూ ప్రశ్నించారు. పార్టీలోనే అసంతృప్తులతో ఆందోళన చెందుతున్న బిజెపి అగ్రనాయకత్వం ఈ సీట్లలో గెలవకుంటే అధికారం పోతుందంటూ తన పార్టీ నేతలను భయపెట్టడడం ద్వారా లేదా సెంటిమెంట్‌ను రేవడం ద్వారా సీట్లను గెలవాలని చూస్తోంది. ఫలితం ఏమిటనేది నవంబర్ పదో తేదీన తేలనుంది.సింధియా గ్రూపు బిజెపిలో చేరిన తర్వాత 14 మంది ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారు. ఇంతమందికి మంత్రిపదవులు ఇవ్వడంపై బిజెపి సీనియర్ నేతల్లో చాలా అసంతృప్తి నెలకొంది. అంతకుముందు మంత్రులుగా చేసిన, ఇతర పదవుల్లో పనిచేసిన దాదాపు 12 మంది సీనియర్ నేతలు మంత్రిపదవుల కోసం ఎదురు చూస్తున్నారు. వీరంతా కూడా సింధియా గ్రూపు పట్ల అసంతృప్తిగా ఉన్నారు. వీరందరూ కూడా ఉప ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు ఎటువంటి కృషి చేయడం లేదు. ఎన్నిక జరుగుతున్న 28 స్థానాల్లో దాదాపు 19 స్థానాల్లో బిజెపి అంతర్గత సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ స్థానాల్లో గెలవడం కష్టంగా మారింది. దీనికితోడు సింధియా గ్రూపు అభ్యర్థులు సభలు, సమావేశాలు పెట్టినప్పుడు స్థానిక బిజెపి నేతలను కలుపుకోని వెళ్లడం లేదు. ఈ పరిస్థితి ఇమర్తి దేవి సభ సందర్భంగా బహిరంగంగానే బయటపడింది. ఆమె సభలో వేదికపైకి పాత కాంగ్రెస్ నేతలందర్నీ కూర్చొపెట్టారు. స్థానిక సీనియర్ బిజెపి నేతలను వేదిక ముందు వరసలో కూర్చొబెట్టారు. దీనిపై బిజెపి నేతలు బహిరంగంగానే మీడియా ముందుకు వచ్చి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఏపీలో తెరుచుకున్న స్కూళ్లు..




హైదరాబాద్, నవంబర్ 2: ఆంధ్రప్రదేశ్‌లో ఇవాల్టి నుంచి స్కూళ్లు తెరుచుకున్నాయి. మార్చిలో లాక్‌డౌన్ వల్ల మూతపడ్డ స్కూళ్లు .. ఇవాళ రిఓపెన్ అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 9,10, తరగతులకు నేటి నుంచి స్కూళ్లకు అనుమతి ఇచ్చారు. విజయవాడతో పాటు అన్ని ప్రధాన పట్టణాల్లో బడులను తెరిచారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విద్యార్థులు పాఠశాలలకు హాజరుకావాల్సి ఉంటుంది. ప్రతి క్లాసు మధ్య శానిటైజ్ చేసుకునేందుకు విద్యార్థులకు 15 నిమిషాల బ్రేక్ ఇస్తున్నారు. అయితే కోవిడ్ నేపథ్యంలో దశలవారీగా స్కూళ్లను తెరిచేందుకు ఏపీ సర్కార్ అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఇటీవలే రిలీజ్ చేసింది. మూడు దశల్లో స్కూళ్లలో తరగతులను నిర్వహించనున్నారు. నవంబర్ 2వ తేదీ నుంచి 9, 10, 11, 12 తరగతులకు రోజు తప్పించి రోజు సగం దినం క్లాసులను నిర్వహించనున్నారు. ఇక 6,7,8వ తరగతి విద్యార్థులకు కూడా హాఫ్ డే స్కూళ్లను స్టార్ట్ చేస్తున్నారు. నవంబర్ 23వ తేదీ నుంచి రోజు విడిచి రోజు ఈ క్లాసులు జరగనున్నాయి. ఇక ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి విద్యార్థులకు డిసెంబర్ 14వ తేదీ నుంచి ప్రత్యామ్నాయ దినాల్లో స్కూళ్లను నిర్వహించనున్నారు.

# నేడే అమెరికా అధ్యక్ష ఎన్నికలు

## ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆసక్తి
## ట్రంప్, జోబిడెన్‌లలో ఎవరికి ఛాన్స్ దక్కనుందో

వాషింగ్టన్,నవంబర్2(ఆర్ఎన్ఎ): ప్రపంయచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న అగ్రరాజ్యం అమెరికాలో నవంబర్ 3న అధ్యక్ష ఎన్నికలు జరుగబోతున్నాయి. మరికొన్ని గంటల్లో జరగబోయే ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నాలుగేళ్ల అధ్యక్ష అనుభవంతో రిపబ్లికన్ల అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్.. ఒబామా హయాంలో ఉపాధ్యక్షుడు, 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో డెమొక్రాట్ పార్టీ తరఫున జో బైడెన్ మధ్య పోరు హోరాహోరీగా సాగింది. విజేత ఎవరో తెలిసేందుకు ఇంకా సమయమున్నా.. కొన్ని నెలలుగా దేశం మొత్తమ్మీద వేర్వేరు సంస్థలు నిర్వహిస్తున్న ఒపీనియన్ పోల్స్ గెలిచేదెవరో చూచాయగా చెప్పేస్తున్నాయి. ఒపీనియన్ పోల్స్ తారుమారైన చరిత్ర ఉన్న నేపథ్యంలో ఈనెల 3న జరిగే ఎన్నికలు ఉత్కంఠ రేపుతున్నాయి. అధ్యక్ష ఎన్నికలలో 2020 అక్టోబర్ 29వ తేదీ నాటికి అత్యధికంగా 8.63 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇది ఈ శతాబ్దపు రికార్డుగా భావిస్తున్నారు. దేశమంతటా కోవిడ్ సమస్య ఉండటంతో ఓటర్లు ఎవరికి వారు వీలుని బట్టి ఓటు వేస్తున్నారు. ఓటర్లలో చైతన్యం పెరిగిందనీ, మొదటిసారి ఓటేస్తున్న యువత, ఓటు హక్కు కొత్తగా వచ్చిన విదేశీయులు కూడా ముందస్తు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారని అంటున్నారు. దాదాపు దేశమంతా ముందస్తు ఓటింగ్ రికార్డు స్థాయిలో పెరిగింది. ముందస్తు ఓటర్లలో ఆఫ్రికన్ అమెరికన్ల సంఖ్య మామూలుగానే ఉందని తెలుస్తోంది. ముందుగానే ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో 27 శాతం మంది కొత్త ఓటర్లని తేలింది. 2016లో 10 శాతం ముందస్తు ఓటు వేసిన ఈ వర్గం వారిలో ఇప్పటికి 9శాతం మంది ఓటేశారు. మంగళవారం కూడా ఎక్కువ శాతం పోలింగ్ జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకపోతే ఎన్నికల నేపథ్యంలో అమెరికాలోని పలు సంస్థలు అభిప్రాయ సేకరణ చేపట్టాయి. యూనివర్సిటీలు, ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఈ పోల్స్ అన్నింటి సారాంశం రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జో బైడెన్ గెలుపు వాకిట్లో ఉన్నారని తేల్చాయి.. అయితే ఎన్నికల ఫలితాలను కచ్చితంగా తేల్చేందుకు ఇవి పెద్దగా ఉపయోగపడవు. 2016లో హిల్లరీ క్లింటన్ దాదాపు అన్ని నేషనల్ ఒపీనియన్ పోల్స్‌లో కలిపి ట్రంప్ కంటే దాదాపు 30 లక్షల ఓట్లు అధికంగా సాధించినా అసలు ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. ఎలక్టోరల్ కాలేజీ వ్యవస్థ దీనికి కారణం. ఇక, అక్టోబర్ 29న మూడు సంస్థలు నిర్వహించిన ఒపీనియన్ పోల్స్ ప్రకారం కూడా జో బైడెన్‌దే పైచేయిగా తేలింది. అమెరికా ఎన్నికల్లో ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయన్నది కాకుండా.. ఏయే రాష్ట్రాల్లో ఎవరికి ఎన్ని ఓట్లు పడ్డాయన్నదే కీలకం. ఉదాహరణకు 2016లో హిల్లరీ క్లింటన్‌కు పాపులర్ ఓట్లు ఎక్కువగా పోలైనా ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు తక్కువగా పడ్డాయి. ట్రంప్‌కు 303 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు పడటంతో విజేతగా నిలిచారు. సంప్రదాయకంగా అమెరికన్ రాష్ట్రాల్లో ఓటింగ్ సరళి దాదాపుగా ఒకేలా ఉంటుంది. మొత్తం 50 రాష్ట్రాల్లో రిపబ్లికన్లకు కొన్ని, డెమొక్రాట్లకు మాత్రమే ఓటేసే రాష్ట్రాలు కొన్ని ఉంటాయి. ఈసారి 38 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లున్న టెక్సాస్ బ్యాటిల్‌గ్రౌండ్ రాష్ట్రాల్లో అతి పెద్దది. కేవలం 4 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు ఉన్న న్యూహ్యాంప్ ÷ర్ అతిచిన్నది. అమెరికా మొత్తమ్మీద 538 ఎలక్టోరల్ ఓట్లు అందుబాటులో ఉండగా, 270 ఓట్లు సాధించిన పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తాడు. బ్యాటిల్ గ్రౌండ్ రాష్ట్రాల్లో జరిగిన ఒపీనియన్ పోల్స్ ప్రకారం జో బైడెన్ అధ్యక్షుడు ట్రంప్ కంటే ఆధిక్యంలో ఉన్నారు. అమెరికా ఎన్నికల్లో ఒపీనియన్ పోల్స్, బ్యాటిల్‌గ్రౌండ్ రాష్ట్రాల పరిస్థితి ఎంత ముఖ్యమో.. అధ్యక్ష స్థానానికి పోటీచేస్తున్న అభ్యర్థుల ముఖాముఖి చర్చలూ అంతే ముఖ్యం.



# ఉరితాళ్ళతో కలెక్టరేట్ ముందు కల్లుగీత కార్మికుల ధర్నా

## కల్లుగీత కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి
## ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్

ఏలూరు,నవంబరు 2 (ఆర్ఎన్ఎ): కల్లుగీత కార్పోరేషన్ కు నిధులు కేటాయించి యదావిధిగా కొనసాగించాలని, లాక్ డౌన్ సందర్భంగా కల్లుగీత కార్మికులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు కల్లు గీత కార్మికులు కదంతొక్కారు. కల్లుగీత కార్మికులు ఉరితాళ్ళు తో నిరసన నిరసన వ్యక్తం చేశారు. ఆదుకోవాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి, జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి మాట్లాడారు. ఆపదలో ఉన్న కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో కల్లుగీతవృత్తికి ఒక విశిష్ట స్థానం ఉన్నదన్నారు. లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తి ఈ రోజు పాలకుల విధానాల వల్ల ఆదరణ కరువై కష్టాలు ఎదుర్కొంటోందని చెప్పారు. రాష్ట్రంలో అనాధిగా లక్షలాదికుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తిని గత తెలుగుదేశం ప్రభుత్వం బుద్ధి పూర్వకంగానే దెబ్బతీసిందని విమర్శించారు. వైసిపిప్రభుత్వం అధికారంలోకి రావడంతో మా సమస్యలు పరిష్కారం అవుతాయని, జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలోఇచ్చిన హామీలు అమలుచేస్తారని మా బతుకులు మారతాయని ఎంతో ఆశతో ఎదురు చూసిన గీత కార్మికులకు నిరాశకల్గిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడచినా కల్లుగీత కుటుంబాల గురించి ఆలోచించనే లేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోనే ఉద్యమ నిర్మాతలైన అమరులు ఎస్.ఆర్. దాట్ల, ధర్మబిక్షం స్ఫూర్తితో పోరాడి 1991 ఫిబ్రవరి 16న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కల్లుగీత కార్పోరేషన్‌ను సాదించుకున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న 2400 కల్లు సొసైటీలు 2014 టి.ఎస్.టిలు(టాడీ పర్ టేపర్)గీత కార్పోరేషన్లో షేరు ధనం కట్టి సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. పూర్వం నుండి గౌడ, శెట్టిబలజ, ఈడిగ, శ్రీశైన,యాతకులాలలోని కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉన్నారని వివరించారు.కుల విభేదాలు లేకుండా, ఐకమత్యంగా, అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉంటూ కల్లుగీత కార్మికులందరిదీ ఒకే కులంగా గీతవృత్తి రక్షణ, వృత్తి ఆదునీకరణ,వృత్తి సంక్షేమం, ఉపాధి-సామాజిక భద్రత కోసం పోరాడుతున్న కల్లుగీత కార్మికులనుఒకటిగానే ఉంచి కల్లుగీత కార్పోరేషన్ కు నిధులు కేటాయించి పాలక వర్గాన్ని నియమించి గీత కార్మికుల సంక్షేమంగురించి పనిచేయించాలని కోరారు. పోరాడి సాధించుకున్నకార్పోరేషను రద్దుచేయకుండా లక్షలాది కల్లుగీత కుటుంబాల సంక్షేమం గురించి ఆలోచించాలని కోరారు.లాక్ డౌన్ కాలంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 40 రోజులు స్వచ్చందంగా కల్లుగీత కార్మికులు తాడిచెట్లు గీయడంమానేశారని గుర్తు చేశారు. తాడిచెట్లను దొంగచాటుగా గీస్తారని భావించిన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వారు కల్లుగీత కార్మికుల మోకులుస్టేషన్లకు పట్టుకుపోయారన్నారు. గీత కార్మికులపై అక్రమంగా కేసులుకూడా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రభుత్వం లాక్ డౌన్ కాలంలో కల్లుగీత కార్మికుల జోలికి పోవద్దని,గ్రామాలలో కల్లు అమ్ముకోమని, తాడిచెట్లు రెరడు రోజులు గియ్యకపోతే పాడైపోతాయని మరల గీసేందుకు పనికిరావనిస్వయంగా ఆ రాష్ట్ర ఎక్సైజ్ మంత్రే మీడియా ద్వారా ప్రకటించి ఉదారత చూపించారన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీతకార్మికులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శ్రమజీవికి శీతలపానీయం తాటికల్లు, వేసవి సంజీవని, పేదల ప్రకృతి వరప్రదాయని కల్లు, పేదవాడి శీతల పానియం తాటికల్లు, పల్లె ప్రాంతాలలో వేసవి కాలంలో అభాగ్యుల నుంచి అమాత్యులవరకు కల్లుసేవిస్తారని వివరించారు. అటువంటి కల్లును వేసవిలో అనేక మంది ఉపశమనం కోసం సేవిస్తారన్నారు. కల్లు తాగడం వల్ల శరీరానికి చల్లధనంకలుగుతుందన్నారు. కల్లు ప్రకృతి పానియం మత్తు పదార్ధంకాదని చెప్పారు.

# యువతకు ఆశాజ్యోతిలా తేజస్వి

## ప్రచారంలో దూసుకుపోతున్న యువనేత
## ఉద్యోగాల కల్పనపైనే ఎక్కువగా ప్రచారం

పాట్నా,నవంబర్2(ఆర్ఎన్ఎ): బీహార్ ఎన్నికల ప్రచారంలో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) నేత తేజస్వీ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా యాన యువతను ఆకట్టుకునేలా ఉద్యోగాల కల్పన ప్రకటనతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే తొలిదశ ఎన్ఇనకలు ముగిశాయి. ఇక రెండోదశ ఎన్నికలు మంగళవారం జరుగనుంది. ఇందులో భాగంగా బీహార్ రెండవ దశ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. ప్రచార పర్యటనల్లో తేజస్వి కొత్త రికార్డులు నెలకొల్పారు. మహాఘట బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ మెరుపు వేగంతో ప్రచారాలు సాగించారు. తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ ఒక్క రోజులో చేసిన అత్యధిక ప్రచార ర్యాలీల రికార్డును తేజస్వీ బద్దలు కొట్టారు. తేజస్వీ ఒక్క రోజులో ఏకంగా 17 ర్యాలీలు, 2 రోడ్డు షోలు నిర్వహించారు. గతంలో బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ యాదవ్ ఒక్క రోజులో 16 ఎన్నికల బహిరంగ సభలలో పాల్గొని రికార్డు నెలకొల్పారు. దీనిని అధిగమిస్తూ కొత్త రికార్డు నెలకొల్పిన తేజస్వీ శనివారం ఉదయం 10 గంటల 5 నిముషాలకు సీతామడి నుంచి ర్యాలీ ప్రారంభించి, వైశాలి జిల్లాల్లోని బిదూపూర్ బ్లాక్‌లో సాయంత్రం 4 గంటల 45 నిముషాలకు చివరి ర్యాలీ నిర్వహిం చారు. ఈ మధ్యలో మొత్తం 17 ర్యాలీలు, 2 రోడ్డు షోలు నిర్వహించారు. మొత్తంగా అధికారమే లక్ష్యంగా ఆయన ప్రచారంలో దూసుకుపోవడమే గాకుండా బిజెపి,నితీశ్‌ల ను సవాల్ చేస్తున్నారు. తర్వాతి తరాలకు అవకాశం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని చెబుతున్నారు. నితీష్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను విపక్షాలకు వెళ్లకుండా జాగ్రత్త పడుతు న్నారు. కేవలం యువతను చైతన్యం చేసేలా ప్రచారం చేపట్టారు.అదేవిధంగా కుల రాజకీయాలకు పెద్ద పీట వేసేందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించారు. నితీష్ కుమార్ తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ఈ యువజన నాయకుడు కొంత ఉత్సాహం నింపుతున్నాడు. దీంతో ఆయనను ఎన్నికల్లో దెబ్బతీయాలన్న లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నారు. నితీష్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, పోలీసులు, అధికార యంత్రాంగం మా మాట వినడం లేదని.. చెబుతున్నారు. ఇక రాష్ట్రంలో ఆధిపత్యం ఎవరు చెలాయించాలో నిర్దేశించే స్థాయికి చేరుకుంటుందని అంటున్నారు. ప్రపంచానికంతటికీ మహమ్మారిగా మారి, ఎనిమిది నెలల నుంచి వేధిస్తున్న ప్రాణాంతక వైరస్‌కు లభించబోయే వ్యాక్సిన్‌ను ఓటర్లకు ఒక తాయిలం లాగా భారతీయ జనతాపార్టీ ఇవ్వజూపడం అన్నది క్షమించరాని నేరంగానే చూడాలని ప్రచారం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దిగజారిన రాజకీయాలకు పాల్పడుతోందని తేజస్వి ప్రచారం చేస్తున్నారు. బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వం ప్రజల కోసం బాగా పని చేసి ఉంటే ..వారు తమ పనులను చెప్పు కోవాలి తప్ప యువతను తప్పుదారి పట్టించరని అంటున్నారు.

# ఎన్టీఆర్ హయాంలో బిసిలకు పెద్దపీట

## అదేబాటలో ఇప్పుడు జగన్ బిసిలకు ప్రాధాన్యం
## బిసి కార్పరేషన్ అభినందన సన్మాన సభలో మంత్రి కొడాలి
## జగన్ బిసిలకు పెద్దపీట వేస్తున్నారన్న నేతలు

విజయవాడ,నవంబర్2(ఆర్ఎన్ఎ): బీసీలను రాజకీయంగా చైతన్యవంతం చేసిన వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మంత్రి కొడాలి నాని వ్యాఖ్యానించారు. సోమవారం జరిగిన బీసీల అభినందన సభలో మాట్లాడుతూ బీసీలంటే ఒకప్పుడు ఎన్టీఆర్ పేరు వినపడేదని అన్నారు. బీసీల అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. అప్పట్లో బీసీలంతా ఎన్టీఆర్‌తో పాటు నడిచారన్నారు. ఇప్పుడు బీసీలకు సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా న్యాయం చేస్తున్నారని కొడాలి నాని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో 56 బీసీ కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి దేశానికే ఒక ఆదర్శంగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని కొడాలి నాని వ్యాఖ్యానించారు. బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని నాని అన్నారు. సోమవారం కృష్ణా జిల్లాలోని నలుగురు బీసీ కార్పొరేషన్ల ఛైర్మన్లు, 34 మంది డైరెక్టర్లకు తమ్మలపల్లి కళాక్షేత్రంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, పార్థసారథి, జోగి రమేష్, వసంత కృష్ణప్రసాద్, దూలం నాగేశ్వరరావు, జగన్‌మోహన్‌రావు, కైలే అనీల్, కొక్కిలిగడ్డ రక్షణ నిధి, నేతలు బొప్పన భవకుమార్,దేవినేని అవినాష్, పూనూరు గౌతంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ బీసీలకు అండగా నిలిచిన ఎన్టీఆర్‌ని చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు.

బీసీ విద్యార్థుల విద్యోన్నతికి వైఎస్ జగన్ బాటలు వేస్తున్నారు. చైర్మన్లు, డైరెక్టర్లు చిత్తశుద్ధితో పనిచేసి పదవులకు న్యాయం చేయాలన్నారు. బీసీల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సచివాలయ వ్యవస్థతో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి బాటలు వేశారని ఎంపీ మోపిదేవి వెంకటరమణ పేర్కొన్నారు. కొన్ని సామాజిక వర్గాలకే పరిమితమైన పదవులను సీఎం జగన్ విస్తృత పరిచారు. బీసీల జీవితాల్లో సీఎం జగన్ వెలిగించిన చిరుజ్యోతి మహోజ్వల జ్యోతిగా మారుతుందని మోపిదేవి పేర్కొన్నారు. బలహీన వర్గాల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు ఎమ్మెల్యే పార్థసారధి అన్నారు. రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టాయన్నారు. 70 శాతం ఉన్న వెనకబడిన కులాలను ఓటు బ్యాంకుగానే చూశారన్నారు.

# మళ్లీ మొదటికి వచ్చిన పోలవరం

## చంద్రబాబు అవినీతిపైన నేతల ఫోకస్
## ప్రాజెక్ట్ పూర్తి చేయించే ప్రయత్నాల్లో లోపం

విజయవాడ,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఎపిలో మరోసారి పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారింది. సిఎం జగన్ తాజాగా ప్రధాని మోడీకి లేఖ రాశారు. నిధులు విడుదల చేసి ప్రాజెక్ట్ పూర్తయ్యేలా చూడాలన్నారు. మరోవైపు నిర్మాణ బాధ్యత కేంద్రానిదే అంటూ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. అలాగే దీని అలక్ష్యానికి చంద్రబాబుదే కారణమని అన్నారు. మాజీ ఎంపి ఉండవల్ల అరుణ్ కుమార్ మరో ఆసక్తికర విసయం తెలిపారు. కేంద్రం నుంచి ప్రాజెక్ట్ నిర్మాణం తసీఉకోవడం తప్పన్నారు. వైకాపా అధికారంలోకి రాగానే పోలవరం బాధ్యతను కేంద్రంపైకి నెట్టేస్తే బాగుండేదన్నారు. అయితే ఇవేవీ చేయకుండా కాంట్రాక్టర్‌ను మార్చడం ద్వారా స్వప్రయోజనాలు ఆశించారన్న విమర్శలు వచ్చాయి. ఇకపోతే వైకాపా ప్రభుత్వ ఆలోచనలకు, కేంద్ర ఆలోచనలకు మధ్య పొంతన కుదరడం లేదు. అలాగే లెక్కల్లో కూడా పొంతన లేదు. దీంతో రాష్ట్రం సమర్పించే లెక్కలపై కేంద్రం సుముఖంగా లేదు.గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, గత ఏడాదిన్నరగా జగన్ ప్రభుత్వం పనులు వేగంగా చేస్తున్నట్టు చెబుతూనే వున్నా పనుల మాత్రం క్షేత్రస్థాయిలో జరగడం లేదు. చంద్రబాబు కేంద్రాన్ని కాదని ఈ ప్రాజెక్ట్ చేపట్టినప్పుడే దీనికి కాలయాపన తప్పదన్న భావన ఏర్పడింది. కేంద్రం చేపట్టి ఉంటే ఈ ఆరేళ్లలో ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యేవి. మరోవైపు నిధుల పీటముడి మరింత బిగియడంతో కేంద్రం ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు ఇస్తుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పోలవరం నిర్మాణంపై 2014 అంచనా ప్రకారం 20 వే కోట్ల పైచిలుకు ఖర్చులో ఇచ్చింది పోను ఇంకా నాలుగు వేల కోట్లు మాత్రమే వస్తాయంటున్నది.తర్వాత పెరిగిన ఖర్చుతో తమకు సంబంధం లేదని కేంద్రం కుండబద్దలు కొట్టింది. నిర్వాసితులవుతున్న లక్షలాది మంది గిరిజనులు ఇతర పేదల పట్ల అటు కేంద్రం ఇటు రాష్ట్రం నిర్లక్ష్య వైఖరినే కొనసాగిస్తున్నాయి. పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బాధ్యతతో నిర్మిస్తామని విబజన చట్టంలో పేర్కొంది. నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రత్యేకంగా హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎలో బాగస్వామిగా టిడిపి, రాష్ట్రంలో దాని నాయకత్వంలో బిజెపి అధికారం పంచుకున్నా పోలవరం అడుగు ముందుకు పడ లేదు. ప్రతిపక్షాల విమర్శలు ప్రజా సంఘాల ఆందోళన తర్వాత 2016 చివరలో మళ్లీ హడావుడి పెరిగింది. జలవనరుల మంత్రిత్వశాఖ నుంచి 2016 డిసెంబరు 23న జాతీయ జల వనరుల అభివృద్ధి సంస్థ(ఎడబ్ల్యుడిఎ)కు పంపిన వర్తమానంలో నీటిపారుదల వ్యయానికి మాత్రమే పరిమితమై వాస్తవిక ప్రగతి ఆధారంగా తనిఖీ జరిగి సర్టిఫికెట్టు వచ్చాకే చెల్లింపు చేయాలని స్పష్టంగా వుంది. కేబినెట్ ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన షెడ్యూల్ ప్రకారమే నిర్మాణం పూర్తికావాలని చెప్పింది. నిధులు అందిన తర్వాత 18 మాసాలలోగా ఆడిట్ నివేదిక అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంటుంది. ముందుగా అనుమతి తీసుకోకుండా వ్యయం పెంచడం అనుమతించబడదు. అప్పుపై వడ్డీలు కట్టాల్సి వుంటుంది గనక సరిగ్గా సమయంలోనే నిధులు విడుదల అవుతాయని స్పష్టం చేసింది. ప్రత్యేక ప్యాకేజీకి చట్టబద్ధత కల్పించే పేరుతో 2017 మార్చి 15న కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంలోనూ ఈ విషయం స్పష్టంగా వుంది. కాంగ్రెస్‌లోనూ టిడిపిలోనూ ఎంపిగా వున్న రాయపాటి సాంబశివరావు రష్తాకు చెందిన ట్రాన్‌స్ట్రాయ్ అనే కంపెనీతో ముడి వేసుకుని అంతర్జాతీయ కోటాలో టెండరు సంపాదించారు గాని పని మాత్రం చెల్లింపు రాలేదంటూ మందకొడిగా నడిపించారు. లాభదాయకంగా చేయగలిగిన మట్టిపని కాంక్రీటు దశకు వచ్చేసరికి చేతులెత్తేశారు. వారిని మార్చడానికి కేంద్రం ఒప్పుకోలేదని సబ్ కాంట్రాక్టరును నియమించేందుకు రాష్ట్ర కబినెట్ నిర్ణయం చేసింది. దీనిపై ప్రత్యేకంగా చంద్రబాబు నాసిక్ వెళ్లి కేంద్ర నీటిపారుదల మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడివచ్చారు.ఈ ప్రాజెక్టు వల్ల ప్రచారం వస్తుంది గనక పాత రేటుకే చేసేందుకు నవయుగ ఒప్పుకుందని చంద్రబాబు ధన్యవాదాలు చెప్పినా విద్యుత్ కేంద్ర నిర్మాణంలో ఎక్కువ లాభం వచ్చేలా ఏర్పాటు జరిగింది. ఇక అధికారం చేపట్టిన జగన్ ప్రభుత్వ హయాంలో ప్రహసనం మరోలా వుంది. అన్ని అంశాల్లో టిడిపిని విమర్శించిన వైసీపీ నేతలు పోలవరం నిధు విడుదలపై కేంద్రం సహాయ నిరాకరణ కన్నా పాత ఆరోపణలకే సమయం కేటాయించారు. కేంద్రానికి వినతులు ఇస్తూనే అప్పటి వరకూ జరిగింది కేవలం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదమని చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రి జగన్ పోవరంలోనవయుగను తప్పించి మెఘా కంపెనీకి అంతకు ముందు కన్నా తక్కువకు కాంట్రాక్టు ఇచ్చారు. దీనిపై నవయుగ కోర్టుకు వెళ్లినా అనుకూల తీర్పు రాలేదు. విద్యుత్ ప్రాజెక్టు, డ్యాం నిర్మాణంలో మొత్తం 800 కోట్లు రివర్స్ ద్వారా మిగిల్చినట్టు చెప్పే రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలమంతా కేంద్రం లేవనెత్తిన అభ్యంతరాలను పైకి చెప్పకుండా అనుకూల ప్రచారం చేసుకుంది. అరకొరగా విదిలించిన నిధులను చూపించడంపైనే కేంద్రీకరించింది.

2019 డిసెంబరులో లోక్‌సభలో సంబంధిత మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ 2014 నాటి అంచనా మేరకు నిర్మాణవ్యయానికే తాము కట్టుబడివున్నామని రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం పూర్తి చేస్తే నిర్మాణం అయిపోతుందని చల్లగా చెప్పారు. మొత్తం లక్షా 5 వేల కుటుంబాలకు పునరావాసం అవసరం కాగా ఇప్పటికి 3422 కుటుంబాకే జరిగినట్టు కూడా మంత్రి ప్రకటించారు. పైగా సెప్టెంబరులో తమ ప్రతినిధి వర్గం కలిసినప్పుడు 47 వేల కోట్ల ఖర్చుకు కేంద్రం ఒప్పుకున్నట్టు కూడా ఇప్పటికీ నీటిపారుదల మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెబుతున్నారు. వాస్తవం ఏమంటే అవన్నీ జల్‌శక్తి శాఖ చెప్పినవి తప్ప ఆర్థిక శాఖ ఆమోదం రాలేదు. ముఖ్యమంత్రి కూడా కేంద్రంతో ఘర్షణ పడకుండా చర్చతో 47వేల కోట్ల మొత్తం రాబట్టాని అధికారులకు సూచించారు. ఈ సమయంలో జరగాల్సింది అన్ని పార్టీలు సంఘాలు కలసి కేంద్రంపై వత్తిడి తేవడం తప్ప టిడిపి వైసీపీలు తమను తాము పొగుడుకుంటూ అవతలి వారిని నిందించినందువలన ఒరిగేది లేదని మేధావులు అంటున్నారు.

# ఐటిడిఏ ద్వారా గిరిజనులకు స్వయం ఉపాధి

## -కోటితో పథకాలు చేపట్టిన ప్రభుత్వం: మంత్రి వెల్లడి

నిర్మల్,నవంబర్2(ఆర్ఎన్ఎ): గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా వారికి ఆదాయం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అటవీ ఉత్పత్తులను సేకరించిడమే కాకుండా గిరిజనులతోనే ప్రాసెసింగ్ యూనిట్లు నిర్వహించి వారి ద్వారానే మార్కెటింగ్ చేయించి వచ్చే ఆదాయాన్ని వారికే చెందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తద్వారా గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గిరి తేనె, సహజ సిద్ధమైన సబ్బులు, షాంపూలు, శానిటైజర్ల తయారీతో బహిరంగ మార్కెట్‌లో జీసీసీ తనదైన ముద్ర వేసిందన్నారు.

అందుకే వీటి ఏర్పాటుకు ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో రూ.

కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సబ్బుల తయారీ పరిశ్రమను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశ్రమల స్థాపనతో గిరిజనులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. గిరిజన మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో కలిసి గిరి తేనె ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డా. క్రిస్టినా జెడ్ చోంగ్తు, ఊట్నూరు ఐటీడీఏ పీవో భవేశ్ మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఇంచార్జి డీఆర్వో రాథోడ్ రమేష్, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లాలో గిరిజన సహకార సంస్థ ఆర్థిక సాయంతో ఏర్పాటుచేసిన సబ్బుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అధికారులతో కలసి పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

# టీఎస్ ఐసెట్ ఫలితాలు విడుదల




వరంగల్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర ఐసెట్–2020 ప్రవేశ పరీక్షల ఫలితాలను వరంగల్‌లో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ పాపిరెడ్డి సోమవారం వరంగల్‌లో విడుదల చేశారు. కొవిడ్–19 నేపథ్యంలో రెండు సార్లు పరీక్షలు వాయిదా వేశామని, వాస్తవానికి మేలోనే నిర్వహించాల్సి ఉందన్నారు. అనేక సమస్యలతోనే మూడోసారి ఐసెట్ ప్రవేశ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. మహమ్మారి సమయంలో విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, వ్యయ ప్రయాసాలకోర్చి నిర్వహించి నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విజయవంతంగా పరీక్షలు నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ, కామర్స్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కు, ఐసెట్ బృందానికి ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి తరఫున అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ఐసెట్‌లో ప్రవేశానికి 58,392 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. 45, 975 మంది పరీక్షకు హాజరైతే 41,506 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఉత్తీర్ణత 90.28 శాతం నమోదైందని పేర్కొన్నారు.

### ర్యాంకులు సాధించిన విద్యార్థులు..

సెట్‌లో మొదటి ర్యాంకును హైదరాబాద్‌లోని ఎస్సానగర్‌కు చెందిన బి శ్రీభశ్రీ 159.5 మార్కులతో మొదటి ర్యాంకును సాధించినట్లు ప్రకటించారు. రెండో ర్యాంకు సందీప్ 144.50 (ఆర్మూర్, నిజామాబాద్), మూడో ర్యాంకు అవినాశ్ సిన్హా 142.43 (హైదరాబాద్), నాలుగు ర్యాంకు ప్రసన్న లక్ష్మి 142.45 (వరంగల్), ఐదో ర్యాంకు మదరవోని శ్రీకృష్ణ సాయి 141.40, (రంగారెడ్డి)ఆరో ర్యాంకు తిప్పర్తి అఖిల్‌రెడ్డి 140.933 (రంగారెడ్డి), ఏడో ర్యాంకు డి జయదీప్ 140.22 ( వెస్ట్ బెంగాల్), ఎనిమిదో ర్యాంకు పాటి అఖిల్‌రెడ్డి 139.11 ( నెల్లూరు ఆంధ్రప్రదేశ్), తొమ్మిదో ర్యాంకు వీఎస్ రాజేఖర్‌రెడ్డి 136.50 (గుంటూరు–ఏపీ), పదో ర్యాంకు మహ్మద్ సొహైల్ 135.86 (భద్రాద్రి కొత్తగూడెం) సాధించినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వివరించారు. కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పురుషోత్తం, ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# నాయిని కుటుంబానికి డిఎస్ పరామర్శ

### తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక అని కితాబు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): మాజీ హోం మంత్రి నాయిని నర్సింహ రెడ్డి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ డి.శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాయిని మృతి చెందడం ఎంతో బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయిని తనకు విద్యార్థి దశ

నుండి స్నేహితుడని... తనకంటే వయసులో పెద్దవాడు అయినా కానీ తనను శీనన్న అని ఎంతో ఆప్యాయంగా పిలిచే వారని గుర్తుచేసుకున్నారు. ఆ కాలంలో ఆయన బుల్లెట్‌పైన వస్తుంటే పులిలా ఉండేవారన్నారు. తెలంగాణకోసం ఎంతో కృషి చేశారని ఎంపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముఖ్య పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆయనక ఊహించినంత ప్రాధాన్యత ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. చివరి దశలో ఆయన అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా వారి పిల్లలకు గుర్తింపు ఇచ్చి, తగిన ప్రాధాన్యత దొరుకుతుందని కోరుకుంటున్నానని అన్నారు. వారి కుటుంబ సభ్యు లకు, బంధువులకు ఎంపీ డి.శ్రీనివాస్ సానుభూతిని తెలియజేశారు.

గత నెలలో అనారోగ్యంతో నాయినినర్సింహారెడ్డి కన్నుమూశారు. ఆయన మరణించి వారం తిరగ్గ ముందే సతీమణి కూడా అనారోగ్యంతో మరణించారు. ఇరువురి మరణంతో నాయిని కుటుంబంలో విషాదఛాయలు? అలముకున్నాయి.

# హాట్ సీటుగా మారిన దుబ్బాక ఉప ఎన్నిక

### పోటాపోటీగా ముగిసిన ప్రచారం
### గెలుపుపై ఎవరికి వారే ధీమా
### నేటి ఎన్నికలో తీర్పు ఇవ్వనున్న ప్రజలు

సిద్దిపేట,నవంబర్2(ఆర్ఎన్ఎ): దుబ్బాక ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకున్న పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేపట్టాయి. నేటి ఉప ఎన్నిక పోలింగ్‌లో ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది 10న కౌంటింగ్‌లో తేలనుంది. అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రచారం చేసిననేతలు, తరవాత ఇంటింటి ప్రచారంలో కలుసుకుని ఓటర్లను ఆకట్టుకునే యత్నం చేశారు. అధికార పార్టీకి ధీటుగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రచారం నిర్వహించాయి. ఇంతకాలం ప్రచారంలో పాల్గొన్న నేతలు ఆదివారం సాయంత్రం దుబ్బాకను వీడారు. ఇక లోకల్ నేతలు ఇంటింటి ప్రచారంలో ఆది,సోమవారాల్లో బాగా దూసుకుని పోయారు.

కాంగ్రెస్ ప్రచారంలో స్పీడు పెంచి, ప్రజల్లోకి దూసుకుని వెళ్లే యత్నం చేసింది. గ్రామగ్రామాన ఇన్‌ఛార్జీలు పనిచేసారు. టిఆర్ఎస్ పాలన వైఫల్యాలపైనే ప్రధానంగా అస్త్రాలను సంధిస్తున్నారు. అలాగే దివంగత ఎమ్మెల్యే చెరుకు ముత్యం రెడ్డి ఛరిష్మాపై బాగా ఆధారపడింది. ఆయన పేరుతోనే ప్రచారంలో ముందుకు సాగారు. అధికార పార్టీ రామలింగారెడ్డి సెంటిమెంట్‌తో ప్రాచరం చేస్తుంటే...కాంగ్రెస్ పార్టీ ముత్యం రెడ్డికమిట్‌మెంట్‌ను తెరపైకి తెచ్చి ప్రచారం చేసింది. ఇద్దరు నేతలకు ప్రజల్లో ఆదరణ ఉండమే ఇందుకు ప్రధానకారణంగా భావించాలి. ఇకపోతే కేంద్రం అందించే సాయం, కెసిఆర్ అసమర్థ పాలన అంటూ బిజెపి హడావిడి చేసింది. పార్టీ నేతలంతా ఇక్కడే మకాం వేసి ప్రచారంలోకి దూకారు. ఇకపోతే టిఆర్ఎస్ తరపున హరీష్ రావు పూర్తిస్థాయి ప్రచార కర్తగా పనిచేశారు. ఇరు పార్టీలను దులిపారు. ఇకపోతే ముత్యం రెడ్డి కుమారుడు చెరుకు శ్రీనివాస రెడ్డి ప్రజలకు బాగా సుపరిచితుడు కావడంతో కాంగ్రెస్‌కు కలసి వచ్చే అంశగా మారింది. అలాగే రఘునందన్ రావు కూడా ఇక్కడే మకాం వేసిన వ్యక్తిగా ప్రజలకు తెలుసు. ఆయన కూడా ప్రచారంలో దూసుకుని పోయారు. అధికార టిఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు ఇరు పార్టీల నేతలు తమ విమర్శలతో యత్నించారు. మూడు పార్టీలు దుబ్బాక ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకున్నాయి. ఎన్నికను మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గతంలోలాగా కాకుండా దుబ్బాక ఎన్నికకు మాత్రం క్షేత్రస్థాయిలో రంగం సిద్దం చేసుకుంది. అధికార టిఆర్ఎస్‌ను ఢీకొనడం అంత ఈజీ కాదు. అయినా ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్న దాని కంటే ప్రయత్న లోపం లేకుండా చూసుకున్నారు. అభ్యర్థి బలమైన వాడైతే అధికార పార్టీతో గట్టిగానే పొట్లాడవచ్చని లెక్కలు వేసిన కాంగ్రెస్, బిజెపిలు తమ అభ్యర్థులగా శ్రీనివాసరెడ్డి, రఘునందన్ రావులను బరిలోకి దింపారు. టీఆర్ఎస్‌లో ఉన్న ముత్యం రెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ గాలం వేసింది. అక్కడి నుండి కాంగ్రెస్ ఉప ఎన్నికలకు ప్లాన్ సిద్ధం చేసుకుంది. ఈ విషయంలో మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ మంత్రాంగం ఫలించింది. ముత్యంరెడ్డికి ఉన్న ఇమేజ్ ను క్యాష్ చేసుకోవడానికి శ్రీనివాస్ రెడ్డిని బరిలో నిలిపితే పోటీ బలంగా ఉంటుందని భావించి, అందుకు అనుగుణంగా పావులు కదిపి సక్సెస్ అయ్యారు. అప్పటి వరకు ఎన్నికలపై పెద్దగా ఆశలు లేని కాంగ్రెస్‌లో చిన్న ఆశ మాత్రం కలిగింది.. దుబ్బాక ఉప ఎన్నికల్లో బీజేపీ కంటే వెనక పడిపోతే ... భవిష్యత్‌కి కష్టమని భయపడింది. కానీ ముత్యంరెడ్డి ఇంటి నుండి అభ్యర్థి అవ్వడంతో టీఆర్ఎస్‌కి గట్టి పోటీని ఇచ్చామని ధీమాకు వచ్చింది. అభ్యర్థి ఎంపిక తరవాత... ప్రచారం పై కూడా సీనియర్ నాయకులంతా కసరత్తు చేశారు. గ్రామానికి ఓ నాయకుడు .. మండలానికి నలుగురు సీనియర్లకు బాధ్యతలు అప్పగించింది. పీసీసీ చీఫ్ ఉత్తమ్ కూడా దుబ్బాక మండలం బాధ్యతలు స్వయంగా పర్యవేక్షించారు. రేవంత్ రెడ్డి.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. దామోదర రాజనర్సింహ... షబ్బీర్ అలీ, సీఎల్పీ నేత భట్టి,శ్రీధర్ బాబు తదితరులు ఇంఛార్జీలుగా బాధ్యతలు తీసుకుని కార్యక్షేత్రంలోకి దిగారు. గ్రామం యూనిట్‌గా నాయకులను రంగంలోకి దించింది. ఎక్కడి వారు అక్కడే ఉండటం... ప్రభుత్వం వైఫల్యాలు... ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులు చెప్పడం అజెండాగా పెట్టుకున్నారు. అదే అజెండాను పక్కకు పోనీయకుండా, టిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తుకుని ప్రచారం చేసారు. అందుకే దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ... ప్రభుత్వ వైఫల్యం... చెరుకు ముత్యంరెడ్డి ఓటు బ్యాంకుని నమ్ముకుంది. బీజేపీని కట్టడి చేయడం లక్ష్యంగా హరీష్ రావు ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకుల పర్యటనతో నియోజకవర్గ క్యాడర్‌లో కొంత ఆత్మస్థైర్యం పెరిగింది. గతంలో కంటే మెరుగైన ఫలితం వస్తుందనే ధీమా పార్టీలో కనిపిస్తోంది. ఇప్పుడు ఫలితం ఎలా ఉన్నా... భవిష్యత్ మాత్రం మనదే అనే ధీమాతో ఉంది. అందుకే ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి... సెంటిమెంట్‌ని తెర మీదకు తెచ్చింది. ఇది కొంత పార్టీకి కలిసి వస్తుందని అంచనా వేసుకుంటున్నారు నేతలు. అభివృద్ధి సిద్దిపేట, గజ్వేల్‌లకే పరిమితంకావాలా...దుబ్బాకకు అవకాశం వద్దా అన్న సెంటిమెంట్ తో పాటు కెసిఆర్ కుటుంబ పాలనను బిజెపి ప్రధాన అంశంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లింది. ఛాలెంజ్ రాజకీయాలు, సవాళ్లు నడిచాయి. అధికార పార్టీ నుండి మంత్రి హరీష్ రావు అన్ని తానై నడిపించడంతో... కాంగ్రెస్ నాయకులు అంతా... హరీష్ రావు టార్గెట్‌గా ప్రచారం చేపట్టారు. సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి దుబ్బాకలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మొత్తంగా ప్రచారం హాట్‌హాట్‌గా సాగడంతో ఇప్పుడు ఇక పోలింగ్‌పై స్థానికనేతలు దృష్టి సారించారు. గెలుపు ఎవర్నది ప్రజలు నిర్ణయించ నున్నారు.

# 50లో అడుగుపెట్టిన మేకపాటి

హైదరాబాద్,నవంబర్2 (ఆర్ఎన్ఎ):పరిశ్రమలు, ఐ.టీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి 49వసంతాలు పూర్తి చేసుకుని 50వ వత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని కే.ఎం.సి కంపెనీ దగ్గర ఉన్నటువంటి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.అలాగే ఆలయ ప్రాంగణంలోని గోమాతకు అరటిపళ్లు తినిపించారు.

# వేములవాడ ఆలయానికి పోటెత్తిన భక్తజనం



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి)ః వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం సోమవారం కావడంతో భక్తులతో కోలాహలంగా మారింది.

వేకువ జాము నుంచే భక్తులు ఆలయంలో స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్లో బారులు తీరారు. రాజన్నకు ప్రీతి మొక్కైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆన్‌లైన్‌లో అభిషేకపూజలు చేశారు. స్వామివారిని దాదాపు 20 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆయల వర్గాలు తెలిపాయి. అలాగే రాజన్న అనుబంధ దేవాలయమైన బద్ధిపోచమ్మ, భీమేశ్వరాలయంలో భక్తులు క్యూ లైన్ లలో నిలబడి స్వామి ,అమ్మ వార్లను దర్శించుకున్నారు.

# ఫలించిన ఇరు రాష్ట్రాల ఆర్టీసీ చర్చలు

### బస్సులు నడిపేందుకు అధికారుల ఒప్పందాలు
### మంత్రి పువ్వాడ సమక్షంలో అధికారుల మధ్య అవగాహన

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ చర్చలు ఫలించాయి. ఇరు రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. తెలంగాణ మంత్రి పువ్వాడ అజయ్ సమక్షంలో ఆర్టీసీ అధికారులు ఒప్పందం చేసుకున్నారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో తెలంగాణ, ఏపీ ఆర్టీసీ ఎండీల కీలక భేటీ జరిగింది. ఇరు రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర బస్సు సర్వీసులపై కీలక చర్చలు జరిపారు. ఇప్పటికే ఇరు రాష్ట్రాల ఆర్టీసీ బస్సులు తిప్పే కిలోమీటర్లపై ఏకాభిప్రాయం కుదిరిన విషయం తెలిసిందే. సమావేశంలో ఆర్టీసీ బస్సు సర్వీసులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఎన్ని కిలోమీటర్లు తిప్పాలన్న ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో టీఎస్ ఆర్టీసీ 1,61,258 కిలోమీటర్లు, తెలంగాణలో ఏపీఎస్ ఆర్టీసీ 1,60,999 కిలోమీటర్ల మేర బస్సులను తిప్పనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ఆర్టీసీ 826 బస్సులను నడపాలని నిర్ణయించగా, తెలంగాణలో ఏపీ 638 బస్సులను నడపనుంది. ఇక తెలంగాణ ఆర్టీసీ విజయవాడ రూట్‌లో 273 బస్సులను నడపనుంది. అదే రూట్‌లో ఏపీ 192 బస్సు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ఏపీలో 826 బస్సులను లక్షా 61 వేల 258 కిలోమీటర్ల మేర టీఎస్ ఆర్టీసీ నడపనుంది. తెలంగాణలో 638 బస్సులను లక్షా 60 వేల 999 కిలోమీటర్ల మేర ఏపీ ఆర్టీసీ నడపనుంది. లాక్‌డౌన్ దగ్గర నుంచి తెలుగు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీలు నిలిచిపోయాయి. అనంతరం కరోనా ఉధృతి తగ్గినా, అన్‌లాక్ ప్రక్రియ నడిచినా బస్సు సర్వీసులు మాత్రం పునరుద్ధరించబడలేదు. పలుమార్లు రెండు రాష్ట్రాల అధికారుల మధ్య చర్చలు జరిగినా ఫలించలేదు. ఎట్టకేలకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో ఎంవోయూపై ఇరు రాష్ట్రాల ఆర్టీసీ ఎండీలు సంతకాలు చేశారు. దీంతో నేటినుంచే రెండు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ బస్సులు పరుగులు పెట్టనున్నాయి.

# ఎక్కడిక్కడ బిజెపి నేతల ముందస్తు అరెస్టులు

### జిల్లాల్లో భారీగా నేతల గృహనిర్బంధాలు
### ప్రగతిభవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): బిజెపి ఆందోళనతో భాగ్యనగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ నిరసనలకు పిలుపునిచ్చిన క్రమంలో బిజెపి నేతలను ఎక్కడిక్కడే గృహనిర్బంధంచేశారు. దీంతో హైదరాబాద్‌లో టెన్షన్‌గామారింది. ప్రభుత్వ కార్యాలయాలు.. మరీ ముఖ్యంగా ప్రగతిభవన్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అయితే రాత్రి నుంచి బీజేపీ ఆఫీస్‌లోనే రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ కుమార్ ఉన్నారు. బీజేపీ ఆఫీస్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. నేతల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా బీజేపీ నిరసనలకు పిలుపునిచ్చింది. దీంతో ప్రగతిభవన్, తెలంగాణ భవన్, డీజీపీ ఆఫీస్ దగ్గర భారీగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. చెక్ పోస్టులు, ముళ్ల కంచెలను పోలీసులు ఏర్పాటు చేశారు. ముట్టడికి ప్రయత్నిస్తారనే అనుమానంతో ముందస్తుగా భారీగా బందోబస్తు నిర్వహించడం జరిగింది. హైదరాబాద్‌లో నిరసనల పేరుతో శాంతి భద్రతలు దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందన్న మంత్రి కేటీఆర్, టీఆర్ఎస్ నేతల ఫిర్యాదులతో పోలీసులు రంగంలోకి దిగారు. అర్ధరాత్రి నుంచే హైదరాబాద్ సహా.. జిల్లాల్లో బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం మొదలుపెట్టారు. హైదరాబాద్ కు వెళ్తారన్న సమాచారం ఉందంటూ జిల్లాల్లో ఆ పార్టీ కార్యకర్తలను స్టేషన్లకు తరలించారు. హైదరాబాద్ బేగంపేటలోని సీఎం క్యాంప్ ఆఫీస్ దగ్గర సెక్యూరిటీ టైట్ చేశారు. అటు తెలంగాణ భవన్, డీజీపీ ఆఫీస్ దగ్గర భారీగా బలగాలను మోహరించారు. ముట్టడికి వస్తే అరెస్టులు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మరోవైపు.. హైదరాబాద్ లో ఎక్కడికక్కడే నేతలను అరెస్ట్ చేస్తున్నారు. రాజేంద్రనగర్, నార్సింగి, మైలార్ దేవ్ పల్లిలో ఇండ్లలోనే నేతలను అదుపులోకి తీసుకుని.. స్టేషన్ కు తీసుకెళ్లారు. మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, బీజేపీ కౌన్సిలర్లు, నేతలను రాయదుర్గం పీఎస్ కు తరలించారు. అటు జిల్లాల్లో అర్ధరాత్రి నేతల ఇళ్లలోకి వెళ్లి మరీ బైండోవర్ చేశారు పోలీసులు. జగిత్యాల జిల్లా కోరుట్ల, ధర్మపురిలో బీజేపీ నేతలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. వరంగల్ నగరంలో అరెస్టులు చేస్తూనే.. నేతల ఇళ్ల ముందు పహారా కాస్తున్నారు. ప్రభుత్వం పోలీసుల సాయంతో బెదిరిస్తూ అక్రమ కేసులు పెడుతోందని నేతలు ఆరోపించారు. కేటీఆర్ ఆరోపణలు ఖండిస్తూ.. జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చింది. ఇకపోతే ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆ పార్టీ కార్యకర్త ఒకరు ఆత్మాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. గంగల శ్రీనివాసయాదవ్ అనే కార్యకర్త ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఘటన కలకలం రేపిన విషయం విదితమే. కార్యాలయ సిబ్బంది, స్థానికులు శ్రీనివాస్ ఒంటిపై నీళ్లు చల్లి మంటలను ఆర్పారు. వెంటనే అతణ్ని పోలీసుల సహాయంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అయితే శ్రీనివాస్ శరీరం యాభై శాతానికి పైగా కాలిపోవడంతో అతని పరిస్థితి విషమంగా ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో పార్టీ నేతలు నిరసనలకు పిలుపునిచ్చారు.

# సండ్రకు ఏసిబి కోర్టులో చుక్కెదురు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఓటుకు నోటు కేసుకు సంబంధించి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు ఏసీబీ కోర్టులో చుక్కెదురైంది. ఓటుకు నోటు కేసు నుంచి తనను తొలగించాలన్న సండ్ర వెంకట వీరయ్య అభ్యర్థనను ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. సోమవారం సండ్ర డిశ్చార్జి పిటిషన్‌తో పాటు, ఉదయ్ సింహ పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణను ఈ నెల 4కి వాయిదా వేసింది.

# బాధితులకు న్యాయం చేయటానికి ప్రజా దివాస్

### 9 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి)ఃబాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో 09 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెన్డింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్ హెచ్ ఓ లను ఆదేశించి నట్లు చెప్పారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము మరియు ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చుని,సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకిదదని ఎ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని జిల్లా ఎస్పీరాహుల్ హెగ్డే చెప్పారు

# ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంజయ్యకు ప్రశంసా పత్రం..



రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి)ఃచందుర్తి మండలం మర్రిగడ్డ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మెడికల అంజయ్య తమిళనాడు అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ సైకాలజిస్ట్ (టిఎన్ ఏసిపి ) ప్రశంశ సోమవారం అందుకున్నారు, ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గత నెల 31వ తేదీన సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు దేశ వ్యాప్తంగా 77 మంది రిసోర్స్ పర్సన్ లు ఆరు వేల మందికి అందరికీ మానసికారోగ్యం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఆన్ లైన్ లో వెబినార్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య పాల్గొని అవగాహన కల్పించగా, ఈ కార్యక్రమానికి సహకరించినందుకు తమిళనాడు అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ సైకాలజిస్ట్ వారు ప్రశంసాపత్రం అందజేశారు, ప్రశాంశా పత్రాన్ని అందుకున్న ఉపాధ్యాయులు అంజయ్యను సర్పంచ్ నేతి కుంట జలపతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ తిరుపతిలు అభినందించారు.

# మరోమారు ఆందోళనలకు దిగిన వరదబాధితులు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): వరద సాయం రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయాన్ని వరద బాధితులు ముట్టడించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధికి చెందిన వరద బాధితులు జీహెచ్ఎంసీ ఎదుట రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేవలం రాజకీయ నాయకుల అనుచరులకు మాత్రమే వరద సాయం అందజేస్తున్నారని, అర్హులకు సాయం అందివ్వడంలేదని బాధితులు ఆరోపించారు. వరద బాధితుల ఆందోళనతో సర్కిల్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆందోళనకారులను సముదాయించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

# దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలి..

### –జెడ్పిటిసి నాగం కుమార్

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి)ః తెలంగాణ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రుడికి జెడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు, చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు,

ఈ ఈ సందర్భంగా జడ్పిటిసి కుమార్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో జోగా పూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కనకయ్య మాట్లాడుతూ గ్రామాల్లోని గొల్ల కురుమలు ఐకమత్యంగా వుంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మ్యాకల పర్శరాములు,ఎంపీటీసీ మ్యాకల గణేష్, జిల్లా కార్యదర్శిముద్దాల రాము, నాయకులు. నాయకులవొల్లెం నాగరాజు, మ్యాకల పర్శరాములు, కోరే పర్శరాములు, మొగుళ్ళ శ్రీహరి.ఏనుగుల పర్శరాములు. మ్యాకల ఎల్లయ్య, ఏనుగుల పర్శరాములు. ఏనుగుల శ్రీనివాస్. తొత్తల్లా పర్శరాములు. ఏనుగుల కృష్ణ.మ్యాకల మల్లేశం.నాగం నాగం రాజమల్లయ్య. నాగం ఎల్లయ్య.పెద్ది వేణు ముద్దాల మల్లయ్య. అయోధ్య పర్శరాములు.నాగం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు, గణేష్. గుంటి కనుకయ్య.నాగం శ్రీనివాస్. పెంటల బీరయ్య. మ్యాకల పర్శరాములు. మ్యాకల లింగయ్య. ముద్దాల గంగరాజు.



# గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలి..

### –ఎంపీపీ బైరగోని లావణ్య

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి)ః గౌడ కులస్తులందరు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు, చందుర్తి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ఆదివారం మండల స్థాయి గౌడ సంఘం సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఇటీవల చందుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన బుర్ర శ్రీనివాస్ గౌడ్ ను గౌడ సంఘం నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎంపీపీ భైరగోని లావణ్య మాట్లాడుతూ చందుర్తి మండలంలో గౌడ సంఘం సోదరులు ఐక్యంగా ఉంటూ అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు, చందుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రమేష్ బాబు సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు, ఉత్తర తెలంగాణ సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంపు నూరి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి గీత కార్మికునికి పెన్షన్, ద్విచక్ర వాహనాలను అందజేయలన్నారు, గీత కార్మికులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కలవడం జరిగిందన్నారు,



చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గౌడ కుల బాంధవుడు బుర్ర శ్రీనివాస్ ఎన్నిక కావడం గౌడ జాతికే గర్వకారణమన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పులి రేణుక సత్యం. గౌడ సంఘం మండల అధ్యక్షులు మెరుపుల నారాయణ, గౌడ సంఘం నాయకులు బొల్లి పెల్లి నాగయ్య గౌడ్, మెరుపుల మల్లేష్ గౌడ్, నర్సయ్యగౌడ్, పులి గంగాధర్, గుర్రం రవీందర్ గౌడ్ తో పాటు అన్ని గ్రామాల గౌడ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు,

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com